జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :217 పేజీలు 8 వెల : 5 ఆదివారం 17 మే 2026

విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను
జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్ UM TV
Contact : 94401 40418, 63038 17489

# పేరికం లేని సమాజామే లక్ష్యం

స్వచ్ఛత మన జీవితోల భాగం కావాలి

ఎక్కువమంది పిల్లలే మనకు సంపద

స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రతో స్వచ్ఛత వైపు అడుగులు వేస్తున్నాం. స్వచ్ఛమైన ఆలోచనలు చేయాలి. అదే మనకు మంచి చేస్తుంది. అలవాట్లు మారాలి.. తద్వారా సమాజం మారుతుంది. గత 16 నెలలుగా స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర నిర్వహిస్తున్నాం. వ్యర్థాల నుంచి కరెంట్ ఉత్పత్తి చేస్తున్నాం. ఒకప్పుడు నా పాదయాత్రల సమయంలో చెత్తే ఎక్కువ కనిపించేది.

2లో..

# ప్లాస్టిక్ వాడకంతో అనర్థాలు

ప్రజలు ప్లాస్టిక్‌కు దూరంగా ఉండాలి

స్వాచ్ఛాంధ్ర కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర

2లో..

# బుల్లెట్ బండిపై చంద్రబాబు..

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకాకుళం జిల్లా నర్సన్నపేటలో పర్యటించారు. 'స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజావేదిక సమీపంలోని స్టాళ్లను సీఎం చంద్రబాబు పరిశీలించారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో 'స్వర ఆర్ట్ గ్యాలరీ'లో గిరిజనులు ప్రత్యేకంగా రూపొందించిన ఓవర్‌కోట్‌ను ఆయన కొనుగోలు చేసి ధరించారు. అనంతరం శ్రీకాకుళం జిల్లాలో పోలీసులు ఏర్పాటు చేసిన 'హెల్మెట్ బ్యాంక్'ను సందర్శించారు. పోలీసులను అభినందించిన సీఎం హెల్మెట్ ధరించి బుల్లెట్ వాహనం ఎక్కారు. ఆయన వెంట కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు, అధికారులు ఉన్నారు.

# భగీరథ్‌ను పోలీసులకు అప్పగించాం: బండి సంజయ్

హైదరాబాద్: చట్టంపై గౌరవంతో తన కుమారుడు భగీరథ్‌ను పోలీసులకు అప్పగించినట్లు కేంద్ర మంత్రి బండి సంజయ్ వెల్లడించారు. పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న భగీరథ్‌ను లాయర్ల ద్వారా పోలీసులకు అప్పగించామని తెలిపారు. మరోవైపు, అతడు దేశం దాటి వెళ్లిపోకుండా లుకౌట్ నోటీసులు జారీ చేసిన పోలీసులు.. ఐదు బృందాలతో గాలిస్తున్న నేపథ్యంలో ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. "చట్టం ముందు నా బిడ్డ అయినా, సామాన్యుడైనా సమానమే.. అందరం చట్టానికి లోబడి ఉండాల్సిందే. తాను ఏ తప్పూ చేయలేదని మా అబ్బాయి పదే పదే చెబుతున్నాడు. వాస్తవానికి ఫిర్యాదు రాగానే పీఎస్‌లో అప్పగిద్దామని అనుకున్నా. లాయర్లను సంప్రదించి తన వద్ద ఉన్న ఆధారాలను పోలీసుల ముందు ఉంచాడు. ఆధారాలను చూసి కేసు కొట్టేస్తారని, బెయిల్ తప్పకుండా వస్తుందని లాయర్లు చెప్పారు. ఇవాళే బెయిల్ వస్తుందని లాయర్లు చెబుతున్నారు. ఇంకా జాప్యం చేయడం సరికాదనే ఉద్దేశంతో మా అబ్బాయిని లాయర్ల ద్వారా పోలీసుల విచారణకు అప్పగించాను. న్యాయ వ్యవస్థపై నాకు సంపూర్ణమైన నమ్మకం ఉంది. వాస్తవానికి కోర్టు ఉత్తర్వులు సోమవారం వెలువడే అవకాశం ఉంది. న్యాయ వ్యవస్థపై నమ్మకంతో ఇంకా ఆలస్యం కావొద్దనే ఉద్దేశంతో విచారణకు పంపించాను" అని సంజయ్ పేర్కొన్నారు.భగీరథ్‌ను అరెస్టు చేశాం: సీపీమరోవైపు, పోక్సో కేసులో బండి భగీరథ్‌ను అరెస్టు చేసినట్లు సైబరాబాద్ సీపీ రమేశ్‌రెడ్డి తెలిపారు. 'నార్సింగిలో పోలీసు అకాడమీ వద్ద అదుపులోకి తీసున్నాం. పేట్ బషీరాబాద్ పోలీసు స్టేషన్‌కు తరలించాం' అన్నారు. ఈ నెల 8న భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు కాగా.. సీఎం ఆదేశాలతో ఈ కేసుపై డీజీపీ సీవీ ఆనంద్ సిట్ ఏర్పాటు చేశారు. ఈ కేసును కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్ దర్యాప్తు చేస్తున్నారు. బాధితురాలి వాంగ్మూలం తర్వాత పోక్సో సెక్షన్లు మార్చారు. భగీరథ్‌పై ఈ ఉదయం పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే.

# పెట్రో ధరల పెంపు.. ప్రజల నెత్తిన పిడుగు

ఈ నిర్ణయంతో అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం

ధరల పెంపు దారుణం అంటూ ఎక్స్‌లో సిఎం రేవంత్ పోస్ట్

2లో..

# నేడు బిజెపి డప్పుడు కళాకారుల ప్రదర్శన

పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ వెల్లడి

విజయవాడ: దళితుల ఆత్మగౌరవ గుండె చప్పుడు పేరుతో బీజేపీ వినూత్న కార్యక్రమం చేపట్టిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. మే 17 ఆదివారం సాయంత్రం అంబేద్కర్ విగ్రహం సాక్షిగా డప్పు కళాకారులతో భారీ ప్రదర్శన ఉంటుందని తెలిపారు. డప్పు ద్వారా ఆధ్యాత్మిక, సంగీత, ప్రచార కార్యక్రమాలు జరుగుతాయన్నారు. డప్పు వాయిద్యానికే జీవితాలను అంకితం చేసిన వారు ఉన్నారని గుర్తుచేశారు. మేల్కొలిపే ఈ డప్పును ఓ దళితుడు మోగిస్తారని.. ఆ తరువాత ఇతర వాయిద్యాలు ప్రారంభమవుతాయని చెప్పారు. బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షులు పనతాల సురేశ్ ఆధ్వర్యంలో డప్పు కళాకారుల కోసం ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వారి బతుకుల్లో వెలుగులు ఇచ్చేలా వారి సంక్షేమం కోసం బీజేపీ కృషి చేస్తోందన్నారు.

భారత రాజ్యాంగం ద్వారా అందరికీ సమాన ప్రాధాన్యం ఇచ్చిన అంబేద్కర్ నడయాడిన ప్రాంతాలను ప్రధాని మోదీ అభివృద్ధి చేశారని మాధవ్ చెప్పారు. విజయవాడలో అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని మాజీ సీఎం జగన్ ఏర్పాటు చేశారని అందరూ అనుకుంటారని.. అది నిజం కాదని స్పష్టం చేశారు. మోదీ ప్రభుత్వం రూ.430 కోట్లు కేటాయించి నిర్మాణం చేసిందని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలు ప్రజల్లోకి వెళ్లేలా రేపు(ఆదివారం) డప్పు కళాకారుల ప్రదర్శనలు ఉంటాయన్నారు. 'చదవండి.. సమీకరించండి.. పోరాడండి అని అంబేద్కర్ చెప్పారు. చదువు ద్వారా సమాజంలో గుర్తింపు ఉంటుందని చెప్పారు' అని గుర్తుచేశారు. రేపు పెద్ద ఎత్తున జరిగే ఈ ప్రదర్శనలో మంత్రి సత్యకుమార్, కూటమి నాయకులు పాల్గొంటారని మాధవ్ తెలిపారు. డప్పు కళాకారులకు చేయూతనివ్వాలని.. ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. అన్ని కులాల వారికి ఆలయాల్లో సమాన ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. దేవాలయ వ్యవస్థలో అన్నివర్గాల వారి పాత్ర ఉంటుందని తెలిపారు. డప్పు కళాకారులు ప్రతి ఉత్సవంలో కీలకంగా పని చేస్తారన్నారు.

# ఏపీ ఐసెట్-2026 ఫలితాల విడుదల

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించిన ఏపీ ఐసెట్-2026 ఫలితాలను మంత్రి నారా లోకేష్ విడుదల చేశారు. ఈ సందర్భంగా పరీక్షలో మొత్తం 91.41 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు వెల్లడించారు. ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఈ పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు హాజరయ్యారు. ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. విద్యార్థులు తమ హాల్‌టికెట్ నంబర్ ద్వారా ఫలితాలను చెక్ చేసుకోవచ్చని సూచించారు.

# బండి భగీరథ్‌పై లుకౌట్ నోటీసులు

బండి సంజయ్ నివాసాల్లో సోదాలు

ఐదు బృందాలు ముమ్మర గాలింపు

2లో..

పదిగ్రాములపై రూ.980ల మేర తగ్గిన ధర

రూపాయి మారకం కనిష్టానికి చేరిక

2లో..

# బంగారం ధరల్లో పతనం

2లో..

# నిజామాబాద్ జిల్లాల్లో 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు

# కాకినాడ జిల్లాలో ఘోర ప్రమాదం

రోడ్డు దాటుతున్న కూలీలపై దూసుకెళ్లిన టిప్పర్

ప్రమాదంలో నలుగురు మహిళా కూలీల దుర్మరణం

ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన డిప్యూటి సిఎం

2లో..

ఉదయం
ఎడిటర్: సి. శేఖర్ యం

## బండి భగీరథ్‌పై లుకౌట్ నోటీసులు

హైదరాబాద్: బండి భగీరథ్ పై పేట్ బషీరాబాద్ పోలీసులు లుక్ ఔట్ నోటీసులు జారీ చేశారు. హైదరాబాద్‌లోని బండి సంజయ్ నివాసంలో తనిఖీలు చేపట్టిన సైబరాబాద్ పోలీసులు.. ఢిల్లీ, కరీంనగర్, హైదరాబాద్‌లో పోలీస్ బృందాలుగా గాలింపు కొనసాగిస్తున్నారు. అతని కోసం 5 బృందాలు గాలిస్తున్నాయని తెలిపిన పోలీసులు వెల్లడించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. పోక్సో కేసులో భగీరథ్‌కు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. దీంతో భగీరథ్‌ను పోలీసులు అరెస్ట్ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. బాలిక స్టేట్‌మెంట్ ఇప్పటికే పోలీసులు రికార్డు చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు మేజిస్ట్రేట్ ఎదుట బాధితురాలి స్టేట్‌మెంట్‌ను మరోసారి రికార్డు చేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం భగీరథ్ పరారీలో ఉన్నట్టు
పోలీసులు తెలిపారు. భగీరథ్‌పై పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో మే 8న పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. బాలిక ఫిర్యాదు మేరకు నమోదైన ఈ కేసులో లైంగిక వేధింపుల ఆరోపణలు ఉన్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తు వేగవంతం చేశారు. ఈ కేసులో విచారణ నిమిత్తం రావాల్సిందిగా భగీరథ్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. అయితే పోలీసుల విచారణకు భగీరథ్ గైర్హాజరయ్యారు. అతని ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉందని, పరారీలో ఉన్నట్టు పోలీసులు తెలిపారు. భగీరథ్ కోసం పోలీసులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు.?

## ప్లాస్టిక్ వాడకంతో అనర్థాలు

మచిలీపట్నం: ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కంకణం కట్టుకున్నారని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. శనివారం మచిలీపట్నం రైతు బజార్ ప్రాంగణంలో జరిగిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని పక్కా ప్రణాళికతో నిర్వహించాలన్నారు. గ్రామ వార్డు, సచివాలయాల వారీగా ప్రతినెల మూడో శనివారం ఈ కార్యక్రమం తప్పనిసరిగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే అనర్దాలను, ప్రజలకు జరిగే నష్టాలను వివరించాలని.. దీనిపై సమగ్ర అవగాహనతో ముందుకు వెళ్లాలని అధికారులకు మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు. రాష్ట్రంలో ఆర్టీసీ బస్సుల ప్రైవేటీకరణ ప్రస్తుత
పరిస్థితుల్లో తప్పనిసరి అని ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు అన్నారు. ప్రభుత్వం ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలుకు సబ్సిడీ ఇస్తున్నప్పటికీ.. ఒక్కో బస్సు ధర సుమారు రూ.1.60 కోట్ల నుంచి రూ. 1.70 కోట్ల వరకు ఉందన్నారు. ?ఇంత పెద్ద మొత్తంలో నిధులు వెచ్చించి బస్సులను కొనుగోలు చేయడం ప్రస్తుతానికి ఆర్టీసీకి, ప్రభుత్వానికి సాధ్యం కాని పనిగా చెప్పుకొచ్చారు. దీనికి బదులుగా బస్సులను ప్రైవేట్ ఆపరేటర్లకు అప్పగిస్తే.. వారే పెట్టుబడులు పెట్టి బస్సులను నడుపుతారన్నారు. దీనివల్ల ఆర్టీసీపై అదనపు ఆర్థిక భారం తగ్గుతుందని తెలిపారు. ుష్ట్రంలో సుమారు 10 వేల బస్సులు నడుస్తున్నాయని ఆర్టీసీ చైర్మన్ తెలిపారు. వాటన్నింటి స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులను తీసుకురావాలంటే దాదాపు రూ.15 వేల కోట్లు అవసరమని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం వల్ల ఆర్టీసీపై ఇప్పటికే ఆర్థిక భారం పెరిగిందన్నారు. ప్రయాణికులకు ఛార్జీలు పెంచే ఆలోచన ఏదీ లేదని స్పష్టం చేశారు. డీజిల్ బస్సులతో పోలిస్తే ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణ ఖర్చు చాలా తక్కువన్నారు. ఎలక్ట్రిక్ బస్సుల వల్ల పర్యావరణ కాలుష్యం తగ్గడమే కాకుండా, నిర్వహణ వ్యయం తగ్గి.. ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే అవకాశం ఉంటుందని అన్నారు. రాబోయే రెండు నెలల్లో ఈ ఎలక్టికల్ బస్సులు అందుబాటులోకి వస్తాయని కొనకళ్ల నారాయణ పేర్కొన్నారు.

## కాకినాడ జిల్లాలో ఘోర ప్రమాదం

కాకినాడ: జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కోవూరు బ్రిడ్జి వద్ద శనివారం జరిగిన ఒక ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు ఉపాధి హామీ కూలీలు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. రోడ్డు దాటుతున్న కూలీలను.. టిప్పర్ లారీ బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం సంభవించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉపాధి హామీ పనుల నిమిత్తం కూలీలు రోడ్డు దాటుతున్నారు. అదే సమయంలో వేగంగా దూసుకొచ్చిన ఓ టిప్పర్ లారీ వారిపైకి దూసుకెళ్లింది. లారీ వేగాన్ని నియంత్రించలేకపోవడంతోనే ఈ ఘోర ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. చనిపోయిన కూలీలు.. సత్యవతి, కృష్ణమ్మ, చిట్టెమ్మ, అన్నవరంగా గుర్తించారు. వీరంతా స్థానిక చీడిగ ప్రాంతానికి చెందినవారని పోలీసులు తెలిపారు. క్షతగాత్రులను అత్యవసర చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (ఉఉఊ)కి తరలించారు. వీరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనతో మృతుల గ్రామాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. రోడ్డు ప్రమాదంపై రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి పొంగూరు నారాయణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పొట్టకూటి కోసం పనులకు వెళ్తున్న నలుగురు మహిళా కూలీలు ఈ ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందడం అత్యంత బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు మంత్రి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రమాద ఘటనపై సమాచారం అందిన వెంటనే మంత్రి నారాయణ స్థానిక అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి ఎలాంటి లోటు రాకుండా, తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా యంత్రాంగాన్ని, వైద్య అధికారులను ఆయన ఆదేశించారు. ప్రభుత్వం వారికి అన్ని విధాలా అండగా ఉంటుందని మంత్రి నారాయణ భరోసా ఇచ్చారు. ఘోర రోడ్డు ప్రమాదంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో నలుగురు మహిళా ఉపాధి హామీ శ్రామికులు మృతి
చెందడం బాధాకరమని అన్నారు. చీడిగ గ్రామానికి చెందిన ఆరుగురు మహిళా శ్రామికులు రోడ్డు దాటుతుండగా టిప్పర్ ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్టు అధికారులు చెప్పారని డిప్యూటీ సీఎం తెలిపారు. పని ప్రదేశంలో ఇలాంటి విషాదకర ఘటన జరగడం తీవ్రంగా కలచివేసిందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కాకినాడ జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించినట్లు వెల్లడించారు. బాధితులు పూర్తిగా కోలుకునే వరకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని చెప్పారు. మృతి చెందిన శ్రామికుల కుటుంబాలకు కూటమి ప్రభుత్వం పెంచిన పరిహారం రూ.4 లక్షలను త్వరితగతిన అందజేస్తామని తెలిపారు. లాగే రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.2 లక్షల సహాయంతో పాటు పీఎం సురక్ష యోజన, పీఎం జీవన్ జ్యోతి యోజన కింద లభించే బీమా మొత్తాన్ని కూడా అందిస్తామని పేర్కొన్నారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా రహదారుల పక్కన జరుగుతున్న ఉపాధి పనుల వద్ద భద్రతా చర్యలు కట్టుదిట్టం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా జాతీయ రహదారులు, బైపాస్ రోడ్లు, ట్రాఫిక్ అధికంగా ఉండే ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి వాహనాల వేగ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచించారు.

## మన సంస్కృతీసంప్రదాయాలు చిరస్మరణీయమని కితాబు

న్యూఢిల్లీ: సెమీకండక్టర్ల విషయంలో భారత్ కీలక ముందడుగు వేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారతదేశం అభివృద్ధిలో దూసుకెళ్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో ఉందని చెప్పారు. దేశంలో ప్రస్తుతం నెలకు 20 బిలియన్ డాలర్ల డిజిటల్ ట్రాన్సాక్షన్లు జరుగుతున్నాయని తెలిపారు. భారత్‌లో ఒకప్పుడు కేవలం 4 యూనికార్న్ సంస్థలే ఉండేవని.. ప్రస్తుతం అవి 100కు చేరాయన్నారు. సెమీకండక్టర్ల అంశంలోనూ భారత్ ముందడుగు వేసిందని.. ఆ దిశగా పనులు కూడా జరుగుతున్నాయని పేర్కొన్నారు. నెదర్లాండ్స్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ.. ది హేగ్ నగరంలో ప్రవాస భారతీయులను కలిశారు. వారితో మాటామంతీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐలపై ప్రశంసలు కురిపించారు. లక్ష్యాలను అధిగమించి వారు పని చేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రధానికి ఘనస్వాగతం లభించింది. ప్రవాస భారతీయులతో కరచాలనం, మాటామంతీ నిర్వహించారు. నెదర్లాండ్స్ నాయకత్వంతో ఎప్పుడు మాట్లాడినా ప్రవాస భారతీయులను ఎంతో ప్రశంసించేవారని ప్రధాని గుర్తు చేసుకున్నారు. హేగ్ నగరం భారతీయ స్నేహానికి సజీవ చిహ్నంగా మారిందన్నారు. కాలం మారినా.. భారతీయ సంస్కృతి మారలేదని కొనియాడారు. ఈ సందర్భంగా ఈయూ దేశాలనుద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. డిజిటల్ చెల్లింపుల్లో భారత్ అగ్రస్థానంలో ఉంది. నెలకు 20 బిలియన్ డాలర్ల విలువైన డిజిటల్ చెల్లింపులు జరుగుతున్నాయి. భారత్‌లో ఒకప్పుడు కేవలం 4 యూనికార్న్ సంస్థలే ఉండేవి. ఇప్పుడు 100కిపైగా ఉన్నాయి. భారత్‌లో సెమీ కండక్టర్ ప్లాంట్ల పనులు జరుగుతున్నాయి. మేడిన్ ఇండియా చిప్‌లు తయారవుతున్నాయి. ఏఐ సమ్మిట్, జీ20 సమావేశాలను విజయవంతంగా నిర్వహించగలిగాం. భారత్‌లో 90 కోట్ల మంది ఓటర్లుగా నమోదయ్యారు. 2024 లోక్ సభ ఎన్నికల్లో 64 కోట్ల మంది ఓటు వేశారు. ఈయూ దేశాల జనాభా మొత్తం కలిపినా 64 కోట్ల మంది కూడా లేరని మోదీ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. 'ఇంతటి ప్రేమ, ఉత్సాహాన్ని చూసి నెదర్లాండ్స్‌లో ఉన్నానన్న సంగతి ఒక్క క్షణం మర్చిపోయాను. భారతదేశంలోనే ఓ ఉత్సవానికి హాజరైనట్లు అనిపించింది. భారత స్నేహానికి ది హేగ్ సజీవ చిహ్నంగా మారిందని అనిపిస్తోంది. నేను నెదర్లాండ్స్ నాయకత్వంతో మాట్లాడిన ప్రతిసారీ వారు ప్రవాస భారతీయులను ప్రశంసిస్తూనే ఉంటారు.
నెదర్లాండ్స్ సమాజానికి, ఆర్థిక వ్యవస్థకు మీరు చేసిన సేవకు ప్రతి భారతీయుడు గర్వపడుతున్నాడు. మీ పూర్వీకులు ఇక్కడికి వచ్చినప్పుడు ఎన్నో విషయాలను వదిలేశారు. కానీ కొన్ని విషయాలు ఎల్లప్పుడూ వారితోనే ఉండిపోయాయి. భారతదేశ మట్టి పరిమళం, పండుగల జ్ఞాపకాలు, భక్తి గీతాల రాగాలు, పూర్వీకులు అందించిన విలువలు వారితోనే ఉన్నాయి. కాలక్రమేణా ఎన్నో సంస్కృతులు కనుమరుగయ్యా యనే వాస్తవానికి మానవ చరిత్రే సాక్ష్యం. కానీ భారతదేశ విభిన్న సంస్కృతి ఇప్పటికీ మన ప్రజల హృదయాల్లో బలంగా ఉంది. తరాలు మారాయి, దేశాలు మారాయి, పరిసరాలు మారాయి, కానీ కుటుంబ విలువలు, మనం ఒక సమూహానికి చెందినవారమనే భావన ఎన్నడూ మారలేదు. సరిగ్గా 12 ఏళ్ల క్రితం ఇదే రోజున, 2014 మే 16న లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. దశాబ్దాల తర్వాత భారతదేశంలో సంపూర్ణ మెజారిటీతో స్థిరమైన ప్రభుత్వం ఏర్పడింది. అప్పటి నుంచి కోట్లాది మంది భారతీయుల నమ్మకం నన్ను ఆగనివ్వదు, అలసిపోనివ్వదు' అని చెప్పుకొచ్చారు.

# పేరికం లేని సమాజామే లక్ష్యం

శ్రీకాకుళం: పేదరికం లేని సమాజం చూడాలనేదే తన కోరిక అని సీఎం చంద్రబాబు అన్నారు. సమాజం మారితే స్వచ్ఛాంధ్ర సాకారమవుతుందని చెప్పారు. శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు.. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తలసరి ఆదాయం పెంచాలనేది తన ప్రధాన లక్ష్యమన్నారు. సంపద సృష్టించి పేదవాళ్లకు పంచాలి. ఆర్థిక అసమానతలు తగ్గించాలి. ప్రభుత్వానికి మంచిపేరు వచ్చిందంటే అది అధికారుల వల్లే వస్తుంది. స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్రతో స్వచ్ఛత వైపు అడుగులు వేస్తున్నాం. స్వచ్ఛమైన ఆలోచనలు చేయాలి. అదే మనకు మంచి చేస్తుంది. అలవాట్లు మారాలి.. తద్వారా సమాజం మారుతుంది. గత 16 నెలలుగా స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర నిర్వహిస్తున్నాం. వ్యర్థాల నుంచి కరెంట్ ఉత్పత్తి చేస్తున్నాం. ఒకప్పుడు నా పాదయాత్రల సమయంలో చెత్తే ఎక్కువ కనిపించేది. చెత్త నుంచి సంపద సృష్టించడానికి పార్కులు ఏర్పాటు చేశాం. సింగిల్ యూజ్ ఎ÷-లాస్టిక్‌ను నిషేధించాలి. గత 23 నెలల్లో రాష్ట్రానికి రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలతో మన పిల్లలకు 24 లక్షల ఉద్యోగాలు వస్తాయి. విశాఖకు గూగుల్ తీసుకొచ్చాం. పరిశ్రమలతో ఉత్తరాంధ్రకే వలసలు రావాలని చంద్రబాబు అన్నారు. ఒకప్పుడు కుటుంబ నియంత్రణ పాటించాలని చెప్పాం. పిల్లలే సంపద అని ఇవాళ చెబుతున్నా. మూడో బిడ్డ పుట్టిన వెంటనే రూ.30 వేలు ఇస్తాం. నాలుగో బిడ్డ పుడితే.. రూ.40 వేలు ఇస్తాం. పిల్లలు భారమనుకోకూడదు.. వాళ్లే సంపద అని గుర్తించాలి. తల్లికి వందనం కింద రూ.15 వేలు అందిస్తున్నాం. భగవంతుడు కరుణిస్తే.. ఈ మొత్తాన్ని పెంచుతాం అని అన్నారు. గత ఐదేళ్లు గొడ్డలి పార్టీ చేసిన అరాచకం చూశాం. ప్రజల ఆస్తులన్నీ మార్చేసి గందరగోళం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల భూముల జోలికి ఎవరూ రాకుండా చర్యలు చేపట్టాం. భూ తగాదాలు లేకుండా చేసే బాధ్యత కూటమి ప్రభుత్వానిది.

## ఐసిసి టెర్రరిస్ట్ అబూ బిలాల్ అల్ మినుకీ హతం

వాషింగ్టన్: ఉగ్రసంస్థ ఐసిస్‌కు చెందిన మరో మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టును మట్టుపెట్టామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ప్రకటించారు. నైజీరియా దళాలతో కలిసి అమెరికా దళాలు ఐసిస్ టెర్రరిస్టు అబూ బిలాల్ అల్ మినుకీని అంతం చేశాయని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఐసిస్ కార్యకలాపాలను పర్యవేక్షించే అతడు సంస్థలో నెం.2 నాయకుడిగా ఉండేవాడని ట్రంప్ చెప్పారు.
ఆఫ్రికాలో దాక్కుంటే తనను ఎవరు ఏమీ చేయలేరని అతడు భావించాడని అన్నారు. కానీ అతడి సమాచారం తమకు నిత్యం అందుతూనే ఉందన్న విషయాన్ని మాత్రం పసిగట్టలేకపోయాడని ఎద్దేవా చేశారు. ఆఫ్రికా ప్రజలకు అతడి పీడ విరగడయ్యిందని కూడా ట్రంప్ వ్యాఖ్యానించారు. అతడి ఉగ్రనీడ తొలగిపోయిందని చెప్పారు. అబూ బిలాల్ అంతంతో ఐసిస్ గ్లోబల్ కార్యకలాపాలకు కూడా పెద్ద దెబ్బతగిలిందని చెప్పారు. ఈ మిషన్‌లో అమెరికా దళాలకు సహకరించిన నైజీరియా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అమెరికా, నైజీరియా సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించాయి. అతడి మృతితో ప్రపంచవ్యాప్తంగా ఐసిస్ కార్యకలాపాలు మరింత బలహీనమవుతాయని ట్రూత్‌లో ట్రంప్ పోస్టు పెట్టారు. నా ఆదేశాల మేరకు అమెరికా బలగాలు, నైజీరియా భద్రతా బలగాలు ఐసిస్ అగ్ర కమాండర్ అబు-బిలాల్ అల్-మినూకిని మట్టుబెట్టాయి. ఐసిస్‌లో రెండో అత్యున్నత హోదాలో ఉన్న మినూకి ఆఫ్రికాలో దాక్కోగలనని భావించాడు. కానీ మా గూఢచార వర్గాలు అక్కడా ఉన్నాయనే విషయం తెలుసుకోలేక పోయాడు. ఇక అతడు ఆఫ్రికా ప్రజలను భయభ్రాంతులకు గురిచేయలేడు. అమెరికన్లు లక్ష్యంగా ఆపరేషన్లకు ప్లాన్ చేయడంలో సహకరించలేడు. అమెరికాతో కలిసి పనిచేసిన నైజీరియా ప్రభుత్వానికి థాంక్స్' అని ట్రంప్ రాసుకొచ్చారు. నైజీరియాలో జన్మించిన మినూకి ఇస్లామిక్ స్టేట్ వెస్ట్ ఆఫ్రికా ప్రావిన్స్ సీనియర్ కమాండర్. ఇస్లామిక్ స్టేట్ తరఫున టెర్రర్ సెల్స్‌కు సూచనలు ఇవ్వడం, అంతర్జాతీయ నిధులను దారి మళ్లించడం వంటి కార్యకలాపాల్లో పాల్గొనేవాడు. ఆ ఆరోపణలతో 2023లో అమెరికా అతడిని ఉగ్రవాదిగా గుర్తించింది.

# ఆర్థిక కార్యాచరణ అత్యవసరం !

నాలుగు రాష్ట్రాలఅసెంబ్లీ ఎన్నికలు ముగిశాక బిజెపిలో కనిపించినంత ఆనందం మిగతా పార్టీల్లో కనిపించలేదు. కేరళలో అధికారం దక్కించుకున్నా కూడా కాంగ్రెస్ లో అంతటి ఆనందం కనిపించలేదు. బెంగాల్ దక్కడంతో బిజెపిలో ఎక్కడలేని ఆనందం, ఉత్సాహం కనిపించింది. ఆ ఆనందాన్ని ప్రజలతో పంచుకునేందుకు బిజెపి సిద్దంగా లేదు. ఎందుకంటే పెట్రో,డీజిల్ ధరలు పెంచడం, ఆర్థిక వ్యవస్థ రోజురోజుకూ కుదేలవ్వడంతో ప్రజల్లో ఒకింత నిరాసక్తి కనిపిస్తోంది. కొత్తగా రెండు రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలోకి వచ్చింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ ఆనందంలో ఉండగానే దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర కష్టనష్టాల నెదుర్కొంటున్న వాస్తవాన్ని గుర్తించారు. హైదరాబాద్ పర్యటనలో ఆయన చేసిన వ్యాఖ్యలు రానున్న ముప్పును ముందే గమనించి చేసిన హెచ్చరికగా గుర్తించాలి. ఈ క్రమంలో ఒక్క బంగారం దిగుమతులే కాకుండా దేశీయ వ్యవసాయ రంగాన్ని దెబ్బతీస్తున్న ఆహార దిగుమతులను కూడా నిలిపి వేయడం మంచిదని ప్రధాని ఎంత త్వరగా గుర్తిస్తే అంత మంచిది. ఆర్థిక వ్యవస్థ రానున్న రోజుల్లో మరింత బలహీనం కానుందన్న కఠోర సత్యాన్ని మోదీ ఒప్పుకున్నారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు చేసిన తప్పులకు ప్రజలు త్యాగాలు చేయాలని ప్రధానమంత్రి పిలుసపునిస్తున్నట్లుగా ఉంది. అందువల్ల రాజకీయ నాయకులకు సంబంధించి విప్లవాత్మక మార్పులు తీసుకుని వస్తే తప్ప సంక్షోభాన్ని గట్టెక్కలేమని ప్రధాని మోదీ గుర్తించడం లేదు. ఇరాన్‌పై అమెరికా,ఇజ్రాయెల్ సంయుక్త దాడులతో మొదలు పెట్టిన యుద్ధం ప్రారంభమై ఈ నెలాఖరుకు మూడు నెలలు పూర్తవుతాయి. ఫిబ్రవరి 28న మొదలైన ఈ యుద్ధం ఇప్పట్లో ముగుస్తుందనడానికి లేదు. ట్రంప్ రోజుకో మాట మాట్లాడుతున్నారు. ఆయన తీరు చూస్తుంటే యుద్ధం ఆగిపోయే సూచనలు కానరావడం లేదు. పశ్చిమాసియాలోని దేశాలన్నీ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఆ యుద్ధంలో పాల్గొంటూనే ఉన్నాయి. ఈ క్రమంలో చమురు సరఫరా నిలిచి పోయింది. హోర్ముజ్ జలసంధి వద్ద అమెరికా ,ఇరాన్‌లు పట్టుబిగించాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 107 డాలర్లుగా ఉన్నది; రూపాయి మారకం విలువ డాలర్‌కు రూ.96కు చేరువలో ఉన్నది. రూపాయి విలువ ఎన్నడూ ఇంతగా పతనం కాలేదు. నిత్యం దాని ధర
పతనం అవుతూనే ఉంది. దీనికి కారణం ఇబబడిముబ్బడిగా దిగుమతులే కారణమని చెప్పనక్కరలేదు. విదేశీ మారక నిల్వలు తగ్గిపోతున్నాయి. అధికారికంగా వినియోగ ధరల సూచీ ద్రవ్యోల్బణం 3.5శాతం కాగా ఆహార ద్రవ్యోల్బణం 4.33శాతంగా ఉంది. గృహావసరాల ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ.913 కాగా కమర్షియల్ సిలిండర్ ధర రూ.3077 నుంచి రూ.3237 దాకా ఉంటోంది; డబ్ల్యూపీఐ ద్రవ్యోల్బణం 8.3శాతంగా ఉంది. ఇవన్నీ కూడా మన ఆర్థిక దౌర్బల్యాన్ని సూచిస్తున్నాయి. నేరుగా ఇవన్నీ ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతున్నవని గుర్తించాలి. దీనిని తట్టుకుని నిలబడేందుకు ధరలు పెంచడం మార్గం కాదు. ప్రజల్లో కొనుగోలు శక్తి పెరగడానికి చర్యలు తీసుకోవడం లేదు. దేశీయంగా ఆహార వస్తువులను ప్రజలకు నేరుగా, చౌకగా అందించే ప్రణాళికలు చేయడం లేదు. తెలుగు రాష్ట్రాలను తీసుకుంటే ఇక్కడ వరి, మిర్చి, శనగ,మక్కజొన్న తదితర పంటలు విపరీతంగా పండుతున్నాయి. ఇవి పండిస్తున్న రైతులకు గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. అలాగే కొనుగోలుదారులకు సరసమైన ధరలకు వస్తువులు దక్కడం లేదు. ఈ వ్యత్యాసాన్ని ప్రభుత్వాలు గుర్తించడం లేదు. బంగారం దిగుమతులను నిలిపివేయడంతో పాటే ఇతర నిత్యావసరాల దిగుమతులను కూడా నిలిపివేయాలి. దేశీయంగా పండుతున్న పంటలకు పోటీగా వస్తున్న ఆహారా ధాన్యాల దిగుమతులపై ఆంక్షలు విధించాలి.

## పెట్రో ధరల పెంపు..ప్రజల నెత్తిన పిడుగు

హైదరాబాద్: పెట్రో ధరల పెంపు వల్ల నిత్యావసరాల ధరలు పెరిగి సామాన్యుల పాలిట పిడుగుపాటు అవుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై స్పందించారు. నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం తాజాగా తీసుకున్న పెట్రోల్, డీజిల్ ధరల పెంపు నిర్ణయం ఏ మాత్రం సమర్థనీయం కాదని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం చూపుతుందని తెలిపారు.మోదీ ప్రభుత్వ అసమర్థ పాలన, అనాలోచిత విధానాల కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైందని సీఎం విమర్శించారు. ఆత్మనిర్భర్ కేవలం ఓట్లు రాల్చే నినాదమే తప్ప.. ఫలితాలు తెచ్చిన పాలసీ కాదన్నది తేలిపోయిందని సీఎం అన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు దెబ్బతిన్నాయని... యువత ఉపాధికి గ్యారెంటీ లేని పరిస్థితి దాపురించిందని వ్యాఖ్యానించారు. రైతుల ఆదాయాలు రెట్టింపు చేస్తామన్న హామీ ఒట్టి మాటగా మిగిలిందన్నారు. గత పదేళ్లుగా రూపాయి విలువ పతనమవుతూ వస్తోందని... ఇప్పుడు ఆ పతనం పరాకాష్ఠకు చేరిందని అన్నారు. ఈ పరిస్థితుల్లో ఇరాన్ – ఇజ్రాయిల్ యుద్ధాన్ని సాకుగా చూపి పెట్రోల్, డీజిల్ రేట్లను పెంచడం సామాన్యుల నడ్డి విరచడమే అంటూ విరుచుకుపడ్డారు. ప్రపంచంలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపామని ఘనంగా ప్రకటించుకుంటున్న మోదీ ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఎలా సమర్థించుకుంటుందని రేవంత్ ప్రశ్నించారు. ఇటీవల జరిగిన నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంత ఎన్నికలకు ముందు మోదీ ప్రభుత్వం 'పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచం' అని
పదే పదే ప్రకటించిందని గుర్తుచేశారు. ఫలితాలు వచ్చి పది రోజులు కూడా గడవకముందే రూ.3 కు పైగా ధరలు పెంచడం ప్రజల నమ్మకాన్ని వంచించడమే అని అన్నారు. కేవలం ఓట్ల కోసం, ఎన్నికల్లో విజయం కోసం మోదీ అబద్దాలు చెబుతారని ప్రజలు భావిస్తున్నారని... ఇది విశ్వాస ఘాతుకం అవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు, డీజిల్ ధరలను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ రేవంత్ రెడ్డి ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## బంగారం ధరల్లో పతనం

న్యూఢిల్లీ: భారత్‌లో శనివారం కూడా బంగారం, వెండి ధరల్లో పతనం కనిపించింది. అంతర్జాతీయ అనిశ్చితులకు తోడు యూఎస్ డెట్ సెక్యూరిటీలపై రాబడులు పెరగడం, డాలర్ బలపడుతున్న నేపథ్యంలో దేశంలో బంగారం, వెండి ధరలు మరోసారి తగ్గాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, శనివారం ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర శుక్రవారంతో పోలిస్తే రూ.980ల మేర తగ్గి రూ.1,56,930కు పడిపోయింది. 22 క్యారెట్ల ఆర్నమెంటల్ పసిడి ధర కూడా రూ.900ల మేర తగ్గి రూ.1,43,850కు చేరుకుంది. నగరంలో కిలో వెండి ధర రూ.15 వేల మేర తగ్గి రూ.2.9 లక్షలకు దిగింది. దేశవ్యాప్తంగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర సగటున రూ.950 మేర తగ్గింది. వెండి ధరలో రూ.10 వేల మేర కోత పడింది. చెన్నైలో ప్రస్తుతం 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,60,910కు చేరుకుంది. 22 క్యారెట్ల గోల్డ్ రూ.1,47,500 వద్ద ట్రేడవుతోంది. న్యూఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,57,080గా, 22 క్యారెట్ల పసిడి ధర రూ.1,44,000గా ఉంది. ముంబైలో 10 గ్రాముల పసిడి ధర రూ.1,56,930కు చేరుకోగా 22 క్యారెట్ల వెండి ధర 1,43,850కు చేరింది. దేశంలోని అన్ని ప్రధాన నగరాల్లో కిలో వెండి ధర రూ.3 లక్షల మార్కు దిగువకు చేరుకుంది. చెన్నైలో గరిష్ఠంగా కిలో వెండి రూ.2.9 లక్షల వద్ద ట్రేడవుతోంది. ఇదిలావుంటే భారత కరెన్సీ సరికొత్త జీవితకాల కనిష్ఠ స్థాయికి పతనమైంది. ఫారెక్స్ ట్రేడింగ్‌లో డాలర్‌తో రూపాయి మారకం విలువ శుక్రవారం ఒక దశలో 50 పైసలు క్షీణించి రూ.96.14కు చేరుకుంది. డాలర్-రూపీ ఎక్స్ఛేంజ్ రేటు రూ.96 మార్క్‌ను దాటడం ఇదే తొలిసారి. అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలతోపాటు అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు మళ్లీ పెరగడం, డాలర్ బలోపేతం, దేశీయంగా ధరలు మరింత ఎగబాకవచ్చన్న ఆందోళనలు ఇందుకు ప్రధాన కారణమయ్యాయి. అయితే, ఆర్‌బీఐ జోక్యంతో రూపాయి మళ్లీ కాస్త కోలుకుంది. దాంతో డాలర్‌తో మారకం రేటు 17 పైసల నష్టంతో రూ.95.81 వద్ద ముగిసింది. ఇది కనిష్ఠ ముగింపు స్థాయి కూడా. గురువారం సెషన్‌లో డాలర్‌తో రూపీ మారకం రేటు 2 పైసలు లాభపడి రూ.95.64 వద్ద క్లోజైంది. అంతర్జాతీయంగా ఆరు ప్రధాన కరెన్సీలతో పోలిస్తే డాలర్ ఇండెక్స్ 0.34 శాతం పెరిగి 99.15 స్థాయిలో ట్రేడైంది. బ్రెంట్ ముడి చమురు బ్యారల్ ధర ఒక దశ లో 3.14 శాతం పెరిగి 109.04 డాలర్లకు చేరుకుంది. 6 రోజుల్లో 2 శాతం డౌన్: గడిచిన 6 ట్రేడింగ్ సెషన్లలో డాలర్‌తో రూపాయి మారకం విలువ దాదాపు 2 శాతం క్షీణించింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 6 శాతానికి పైగా పతనమైంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, దాంతో చమురు ధరలు 100 డాలర్ల పైకి ఎగబాకడం, మన ఈక్విటీ మార్కెట్ నుంచి విదేశీ సంస్థాగత పెట్టుబడుల నిరవధిక ఉపసంహరణ, ద్రవ్యోల్బణ భయాలు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ) ప్రవాహం తగ్గడం వంటి అంశాలు మన కరెన్సీపై ఒత్తిడి పెంచాయని ఫారెక్స్ వర్గాలు పేర్కొన్నాయి. కాగా రూపాయిపై ఒత్తిడి కొనసాగనుందని మిరే అసెట్ షేర్‌ఖాన్ రీసెర్చ్ అనలిస్ట్ అనూజ్ చౌదరి అన్నారు. మున్ముందు సెషన్లలో డాలర్-రూపీ ఎక్స్ఛేంజ్ రేటు రూ.95.60-96.20 శ్రేణిలో కదలాడవచ్చన్నారు.

## నిజామాబాద్ జిల్లాల్లో 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు



హైదరాబాద్: ఈ నెల 26న నైరుతి రుతుపవనాలు అండమాన్ నికోబార్ దీవుల మీదుగా కేరళ తీరాన్ని తాకుతాయని, అక్కడి నుంచి నాలుగైదు రోజుల్లో తెలంగాణలో ప్రవేశిస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. అయితే తెలంగాణలో మాత్రం ఎండల తీవ్ర తగ్గడం లేదు. ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణ అధికారి ధర్మరాజు తెలిపారు. మహబూబ్‌నగర్, గద్వాల, నారాయణపేట జిల్లాల్లో 41-44 డిగ్రీలు, మిగతా జిల్లాల్లో 40 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు చెప్పారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముంది.

## వినూత్న నిరసన: అంబులెన్స్‌ను తాడుతో లాగిన సి.పి.ఐ నాయకులు!

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

ఎమ్మిగనూరు పట్టణంలో ?కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలపై ఎమ్మిగనూరులో సి.పి.ఐ ఆధ్వర్యంలో ఇవాళ ఒక వినూత్న నిరసన కార్యక్రమం.ఎమ్మిగనూరులోని ఎం జి. పెట్రోల్ బంక్ సమీపంలో. పెరిగిన ఇంధన ధరల వల్ల సామాన్యుడి బతుకు భారమైపోవడమే కాకుండా, అత్యవసర సేవలు అందించే అంబులెన్స్‌లు కూడా నడవలేని పరిస్థితి వచ్చిందంటూ.. అంబులెన్స్‌ను తాడుతో లాగుతూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేయడం జరిగింది.డిమాండ్: పేద, మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తున్న పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని సి.పి.ఐ నాయకులు తీవ్రంగా డిమాండ్ చేశారు

## పిడుగురాళ్లలో స్వచ్ఛ భారత్- స్వచ్ఛ పర్యవేక్షణ

ర్యాలీ చేసిన కూటమి నాయకులు, అధికారులు

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, మే 16 :**

గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పిడుగురాళ్లలోని 13వ వార్డు, 14వ వార్డు మరియు 8వ సచివాలయం పరిధిలో శనివారం "స్వచ్ఛ-భారత్ స్వచ్ఛ పర్యవేక్షణ" మరియు ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా మన పరిసరాలు ఇంట్లో ప్లాస్టిక్ తగ్గించు వాడకం గురించి ప్లాస్టిక్ వ్యర్థాలను మున్సిపల్ సిబ్బందికి అందించలని, ప్లాస్టిక్ కవర్లు వాడకం తగ్గించాలని, మురికి కాలవ లో ప్లాస్టిక్ కవర్లు వేయకుండా ఉండటం గురించి ఇంటింటికి తిరిగి తెలియజేసినారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రత దాని యొక్క ఆవశ్యకత ప్రయోజనాల గురించి ప్రజలకు వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో 13వ వార్డు ఇన్చార్జి సుతారు నాగమల్లేశ్వరరావు,14వ వార్డు ఇన్చార్జి గుదే కృష్ణ, పట్టణ మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ రాము పలు జాగ్రత్తలు, సూచనలు ప్రజలకు సూచించారు.

## రైతులకు సబ్సిడీతో పశుగ్రాస విత్తనాలు పంపిణీ

పశు గ్రాసాల పెంపకం,పశు గ్రాసాల విత్తనాల సరఫరా ద్వారా కరువు నివారణ చర్యలు.

**తుగ్గలి:ఉదయం న్యూస్:**

ప్రభుత్వం ద్వారా సబ్సిడీతో కూడిన పశుగ్రాస విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు పశు వైద్యాధికారి బాలకృష్ణ తెలియజేశారు. శనివారం మండల కేంద్రమైన తుగ్గలి నందు పశుగ్రాస రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి బాలకృష్ణ మాట్లాడుతూ కరువు నివారణ చర్యలలో భాగంగా తుగ్గలి మండల పశువైద్యశాల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ వారు పాడి రైతులకు పశుగ్రాస విత్తనాలను 75% సబ్సిడీతో అందజేస్తుందని,ఇందులో జొన్న మరియు మొక్కజొన్న పశు గ్రాస విత్తనాల వివిధ రకాలను రైతులకు సరఫరా చేయనున్న ఆయన తెలియజేశారు.అలాగే బహువర్షిక పశు గ్రాసాలు పెంచుకునుటకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం వారి ఆర్థిక సహకారంతో ఒక ఎకరాకు యాభై ఆరువేల రూపాయలు రెండు సంవత్సరాలకు గాను పాడి రైతులకు ఆర్థిక సాయం అందనున్నదని ఆయన తెలియజేశారు.ఈ పశుగ్రాస పంటల సాగు ద్వారా తక్కువ నీటితో అధిక పశుగ్రాస ఉత్పత్తి సాధ్యమవుతుందని, అలాగే పశువులకు పోషకాహార విలువలు గల మేత అందుబాటులో ఉండుట వలన పాల ఉత్పత్తి పెరుగుటకు దోహదపడుతుందని ఆయన తెలియజేశారు.కరువు పరిస్థితుల్లో పాడి రైతులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కావున తుగ్గలి మండలంలోని పాడి రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని,పశు గ్రాసాలు పెంచుకొని,సబ్సిడీ పథకం ద్వారా పశుగ్రాస విత్తనాలను పొందవలసిందిగా పశుసంవర్ధక శాఖ అధికారులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కోతుల బావి భక్తాంజనేయ స్వామి దేవాలయం స్థల సమస్యను పరిష్కరించడానికి రహస్య త్రిమాన్ కమిటీని వేస్తామని రాష్ట్ర పెద్దలు తెలియజేశారు.

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

ఎమ్మిగనూరు పట్టణంలో శ్రీ కోతుల బావి దేవాలయం తో ఆటలాడుతున్న పాలకులు మరియు మున్సిపల్ కమిషనర్ శ్రీ కోతుల బావి భక్తాంజనేయ స్వామి దేవాలయం పై అరాచకమా అధికార దర్పంత్రీ కోతుల బావి భక్తాంజనేయ స్వామి దేవాలయం నందు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. మీడియా సమావేశంలో ఆలయ కమిటీ అధ్యక్షులు నాగేశప్ప మాట్లాడుతూ ఈ దేవాలయం కమిటీలో ఉన్న ప్రతి ఒక హిందువు ఎమ్మెల్యే యాంటీబ్యాచ్ కాదని ఎమ్మెల్యే గుర్తించి ఈ ఆలయం దగ్గర అడ్డంగా పెట్టిన మండలం తొలగించి స్థలాన్ని ఆలయానికి కేటాయించాలని తెలియజేశారు.ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు మధు బాబు గారు మాట్లాడుతూ స్వామి ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి అంటూ భక్తుడు భాస్కర్ చంద్రశేఖర్ కాదు మున్సిపల్ చంద్రశేఖర్ అంటూ ఈ భక్తుడు దేవాలయం దగ్గర ఉన్న వ్యాపారస్తులతో డబ్బులు తీసుకొని స్వామివారికి ముడుపు చెల్లించారు ఇంకా ముడుపులు కావాలంటే ప్రతి ఒక్క హిందువు ఇంటికి వెళ్లి జోలె పట్టి భిక్షటన చేసి మీకు కావలసినంత డబ్బులు ఊరుస్వామి దయచేసి ఈ దేవాలయం దగ్గర ఉన్న స్థలాన్ని దేవాలయానికి కేటాయించాలని దేవాలయ అభివృద్ధికి పాటుపడాలని తెలియజేశారుఆలయ కమిటీ మెంబర్ దయాసాగర్ మాట్లాడుతూ ఇక్కడ ఉన్న మున్సిపల్ కమిషనర్ ఒక దొంగ కమిషనర్ అంటూ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో చైర్మన్ తీర్మాన పరిధిన బంధం తొలగించమని చెప్పిన కమిషనర్ తొలగించలేదు అంటూ ఆయన పై మండిపడ్డారు. అలాగే గుడి సమస్యను గుడి దగ్గర దోచుకుంటున్న స్థలాన్ని మంత్రి నారా లోకేష్ దగ్గరికి అలాగే బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ గారి దగ్గరికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దగ్గరికి ఈ సమస్యను తీసుకెళ్లడం జరిగింది. వారు దీనిపై సానుకూలంగా స్పందిస్తూ ఆ సమస్యను పరిష్కారం దిశగా చేస్తామని హామీ ఇచ్చారుప్రధాన కార్యదర్శులు వడ్డే ఉరుకుందు గారు మాట్లాడుతూ గత నాలుగు నెలల నుండి గుడి దగ్గర కార్యక్రమాలు జరుగుతున్న ఇదే రూట్ లో వెళ్తున్న ఎమ్మెల్యే ఏ రోజు కూడా గుడి లోపలికి వచ్చి స్వామివారిని దర్శించుకున్నది లేదు గుడి సమస్య గురించి మాట్లాడింది లేదు అని అన్నారు.ప్రధాన కార్యదర్శి మాల సత్య మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ ముందు మీరు ఎమ్మిగనూరులో విచ్చలవిడిగా తిరుగుతున్న కుక్కలను పట్టించుకోండి గుడి దగ్గర డబ్బాలు వేసి డబ్బులకు ఆశపడడం కాదు అని మాట్లాడారు. సమావేశంలో ఆలయ కమిటీ సభ్యులు హిందూ బంధువులు పాల్గొన్నారు

## బేతంచర్ల నగర పంచాయతీలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమం

**బేతంచెర్ల, ఉదయం న్యూస్:**

బేతంచర్ల నగర పంచాయతీ లో శనివారం నాడు నగర పంచాయతీ కమిషనర్ హరిప్రసాద్, ఎంపీడీవో ఫజల్ రహమాన్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నగర పంచాయతీ నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి పాత బస్టాండులో మానవహారాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బేతంచర్ల నగర పంచాయతీని ప్లాస్టిక్ రహిత నగర పంచాయతీగా మారుస్తామని ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ప్లాస్టిక్ వల్ల వచ్చే అనర్థాలను వారికి వివరించారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా డస్ట్ బిన్ లో మాత్రమే వెయ్యాలని సూచించారు. అనంతరం పాత బస్టాండ్ లో ఉన్న భారత్ బేకరీ వద్ద చెత్త డస్ట్ బిన్ లను ఏర్పాటుచేసి వాటిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్ తస్లీమా, ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ మధు, సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు

# ప్లాస్టిక్‌కు చెక్... స్వచ్ఛ నంద్యాలకై వినూత్న కార్యక్రమం

1 కేజీ ప్లాస్టిక్ ఇస్తే... చక్కెర, సేమియా, గుడ్ల బహుమతిరోడ్లపై చెత్త వేస్తే జరిమానాలు తప్పవు : మంత్రి ఫరూక్ హెచ్చరిక సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనపై కఠిన చర్యలు : కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల, మే 16:- ఉదయం న్యూస్ ప్రతినిధి**

పరిశుభ్రమైన నంద్యాల నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని, స్వచ్ఛత ప్రతి పౌరుడి సామాజిక బాధ్యతగా భావించాలని రాష్ట్ర న్యాయశాఖ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న "స్వర్ణాంధ్ర – స్వచ్ఛఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా శనివారం నంద్యాల పట్టణంలోని గాంధీచౌక్ మార్కెట్ బజార్ ప్రాంతంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారితోపాటు మంత్రి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి, కలెక్టర్ స్వయంగా పారిశుధ్య పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నంద్యాల నియోజకవర్గాన్ని పరిశుభ్రత, పచ్చదనంలో రాష్ట్రానికి ఆదర్శంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా మార్కెట్ ప్రాంతాల్లో వ్యాపారులు చెత్తను రోడ్లపై, కాలువల్లో వేయకుండా మున్సిపల్ వాహనాలకే అందించాలని సూచించారు. "స్వచ్ఛఆంధ్ర అనేది కేవలం ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదు, ప్రతి ఇంటి బాధ్యతగా భావించాలని, ప్రజల సహకారం లేకుండా ఏ కార్యక్రమమూ విజయవంతం కాదు" అని మంత్రి పిలుపునిచ్చారు.

**ప్లాస్టిక్ ఇస్తే... నిత్యావసరాల బహుమతి**

స్వచ్ఛ సర్వేక్షణ్ 2025–26 కార్యక్రమంలో భాగంగా నంద్యాల మున్సిపాలిటీ పరిధిలో ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణకు వినూత్నంగా ఏర్పాటు చేసిన "వేస్ట్ ప్లాస్టిక్ మార్పిడి కేంద్రం"ను మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి ప్రారంభించారు. ప్లాస్టిక్ కవర్లను కాల్చడం, ఖాళీ ప్రదేశాల్లో పడేయడం వల్ల పర్యావరణానికి తీవ్రమైన హాని కలుగుతోందని పేర్కొన్నారు. ఈ కేంద్రంలో ప్రజలు 1 కిలో ప్లాస్టిక్ వ్యర్థాలను అందజేస్తే 1 కిలో చక్కెర లేదా 1 కిలో బాంబినో సేమియా లేదా 6 కోడి గుడ్లను ప్రోత్సాహకంగా అందజేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు పట్టణ ప్రజలకు మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా చక్కెర, సేమియా ప్యాకెట్లను పంపిణీ చేశారు.

**చెత్త పారబోసేవారిపై కఠిన చర్యలు**

వ్యాపారులు రాత్రివేళల్లో దుకాణాల చెత్తను రోడ్లపై, డ్రైనేజీల్లో వేయడం వల్ల కాలువలు మూసుకుపోయి పట్టణం కలుషితమవుతోందని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజారోగ్యానికి హానికరంగా మారుతున్న ఈ పరిస్థితులను నివారించేందుకు సీసీ కెమెరాల ద్వారా నిఘా పెట్టి, ట్రాఫిక్ మరియు సివిల్ పోలీసుల సహకారంతో జరిమానాలను విధిస్తామని హెచ్చరించారు. అవసరమైతే ట్రేడ్ లైసెన్సులు కూడా రద్దు చేసే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్లాస్టిక్, కాగితం వంటి వ్యర్థాలను సేకరించే పేదలకు ఇది ఉపాధి అవకాశంగా మారుతుందని, వారు సేకరించిన వ్యర్థాలను అందజేస్తే ఉపాధితో పాటు పోషకాహార పదార్థాలు కూడా అందించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ట్రాఫిక్ నిబంధనల అమలులో కఠినత్వం అవసరమని, చట్టాల పట్ల ప్రజల్లో బాధ్యత పెంపొందించేందుకు పెనాల్టీలు తప్పనిసరి అని పేర్కొన్నారు. స్వచ్ఛత కార్యక్రమాల అమలులో జిల్లా కలెక్టర్ రాజకుమారి, మున్సిపల్ కమిషనర్ చురుకుగా పనిచేస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారని మంత్రి అభినందించారు. పిల్లల్లో కూడా స్వచ్ఛతపై చైతన్యం పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

**ప్లాస్టిక్ వినియోగంపై కఠిన చర్యలు - కలెక్టర్**

జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఆలోచనల మేరకు ప్రతి గ్రామం, ప్రతి వార్డును పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు "స్వర్ణాంధ్ర – స్వచ్ఛఆంధ్ర" కార్యక్రమాన్ని నిరంతరంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు వివిధ థీమ్స్‌తో 16 విడతలు పూర్తి కాగా, 17వ విడతలో పూర్తిగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనపై దృష్టి సారించినట్లు వెల్లడించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించాలని ఇప్పటికే హోల్‌సేల్ వ్యాపారులు, దుకాణదారులకు అడ్వైజరీ నోటీసులు జారీ చేశామని, ఇకపై దశలవారీగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మొదట అవగాహన కల్పిస్తామని, ఆ తరువాత కూడా మార్పు లేకుంటే జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. "మన ఇల్లు ఎంత శుభ్రంగా ఉంచుకుంటామో, పరిసరాలను కూడా అంతే బాధ్యతతో కాపాడుకోవాలన్నారు. ప్రతి పౌరుడిలో సివిక్ సెన్స్ పెరిగితే నంద్యాలను స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దడం సాధ్యమవుతుంది" అని కలెక్టర్ పేర్కొన్నారు. ప్లాస్టిక్ మార్పిడి కేంద్రాలను మున్సిపల్ కార్యాలయం, జీజీహెచ్ ఆసుపత్రి, గాంధీచౌక్ ప్రాంతాల్లో ఏర్పాటు చేశామని, ప్రజలు రోడ్లపై లేదా కాలువల్లో ప్లాస్టిక్ వేయకుండా ఈ కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. దుకాణదారులు, వ్యాపారులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు సమిష్టిగా ముందుకు వస్తే పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన నంద్యాలను నిర్మించగలమని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## ఎరువుల విక్రయాల్లో అక్రమాలు జరిగితే చర్యలు తప్పవు

జిల్లాలో నిబంధనలు ఉల్లంఘించిన 15 ఎరువుల దుకాణాల లైసెన్స్ ల సస్పెన్షన్

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

కర్నూలు, మే 16:- ఎరువుల విక్రయాల్లో అక్రమాలు జరిగితే చర్యలు తప్పవు అని, ఎరువుల విక్రయాల్లో పారదర్శకత పాటించాలని, స్టాక్ రిజిస్టర్, ఈ-పాస్ వివరాలు సక్రమంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఎరువుల దుకాణం యాజమాన్యాలను ఆదేశించారు. శనివారం నగరంలోని పాత బస్టాండ్ సమీపంలో ఉన్న సూర్య ట్రేడర్స్ ఎరువుల దుకాణాన్ని, బంగారు పేటలో ఉన్న శ్రీ శివ రామకృష్ణ ఎరువుల దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి యూరియా ఎరువుల నిల్వలు, విక్రయ రికార్డులు, రైతులకు సరఫరా చేస్తున్న విధానాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా శ్రీ శివ రామకృష్ణ ఎరువుల దుకాణం లైసెన్స్ ను సస్పెండ్ చేశారు. రికార్డుల్లో ఉన్న స్టాక్ కు గొడౌన్లో ఉన్న స్టాక్ మధ్య తేడా ఉండటంతో కలెక్టర్ ఈ షాప్ లైసెన్స్ ను సస్పెండ్ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతు ఎరువు కొనుగోలు చేసిన వెంటనే బిల్లు జారీ చేయాలని, అనంతరం అదే వివరాలను స్టాక్ రిజిస్టర్‌లో నమోదు చేసి మిగిలిన నిల్వలను స్పష్టంగా చూపించాలని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా ఆ రోజు జరిగిన మొత్తం అమ్మకాల వివరాలను ఈ-పాస్ (జుశ్రీవఎ్‌తీశీఅఱష ూశీఱఅ్ శీట ుaశ్రీవ) యంత్రంలో కూడా నమోదు చేయాలన్నారు. రైతులకు యూరియా ను విక్రయించిన అనంతరం ఖచ్చితంగా వారి ఫోన్ నెంబర్ లను నమోదు చేయాలని కలెక్టర్ సంబంధిత షాప్ యాజమాన్యాలను ఆదేశించారు. జిల్లాలో ఈ రోజుతో కలిపి ఇప్పటివరకు 15 లైసెన్స్ లను సస్పెండ్ చేశామని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో యూరియా ఎరువుల అమ్మకాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. గత 3 సంవత్సరాల సగటు అమ్మకాలతో పోల్చితే ప్రస్తుత సమ్మర్ సీజన్‌లో అధికంగా యూరియా విక్రయాలు జరుగుతున్న రిటైల్ దుకాణాలను "హాట్‌స్పాట్ అవుట్‌లెట్స్" గా గుర్తించి రాష్ట్ర స్థాయి నుండి వచ్చిన ఔట్ లెట్ వివరాల ఆధారంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మార్చి, ఏప్రిల్, మే నెలలలో సాధారణంగా పంటల సాగు తక్కువగా ఉండే పరిస్థితుల్లో కూడా కొన్ని దుకాణాల్లో యూరియా అమ్మకాలు గణనీయంగా పెరగడం పై తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. గత 3 సంవత్సరాలలో ఒకటి లేదా ఒకటిన్నర టన్నుల మేర మాత్రమే విక్రయాలు జరిగిన చోట చాలా వ్యత్యాసాలతో అమ్మకాలు నమోదవుతున్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేపట్టడం జరిగిందన్నారు. యూరియా అక్రమ నిల్వలు, అధిక ధరలకు విక్రయాలు జరగకుండా నిరంతర తనిఖీలు కొనసాగిస్తామని కలెక్టర్ తెలిపారు. యూరియా విక్రయాలు, ఈ-పాస్ నమోదు, స్టాక్ బుక్, బిల్ బుక్, స్టాక్ రిజిస్టర్ వివరాలను సమగ్రంగా పరిశీలించడం జరుగుతుందన్నారు. రైతులకు విక్రయించిన ప్రతి ఎరువు సంచిని తప్పనిసరిగా ఈ-పాస్ యంత్రంలో నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు. రైతుల ఆధార్ నంబర్, ఓటీపీ లేదా వేలిముద్ర ధృవీకరణ ద్వారా మాత్రమే విక్రయాలు నమోదు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కొన్ని దుకాణాలు ఫిబ్రవరిలో జరిగిన విక్రయాలను ఏప్రిల్‌లో ఈ-పాస్‌లో నమోదు చేస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయని, ఆర్థిక సంవత్సరం ముగింపు అనంతరం ఆలస్యంగా విక్రయాలను నమోదు చేయడం లాంటివి జరిగితే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

## ప్రాణాపాయ స్థితి నుండి కాపాడిన శాంతిరామ్ హాస్పిటల్ వైద్యులు

ఐ వి సి ఫిల్టర్ ప్రక్రియ విజయవంతంశాంతిరామ్ హాస్పిటల్ వైద్యులు అద్భుత విజయం

నంద్యాల, 16 /05/ 2026

నంద్యాలలోని ప్రముఖ శాంతిరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో వైద్యులు మరో అరుదైన ఘనత సాధించారు. 40 సం" పి. నరసింహులు అనే వ్యక్తిని అత్యంత క్లిష్టమైన ప్రాణాపాయ స్థితి నుండి వైద్యులు రక్షించారు.

కేసు వివరాలు:

పి. నరసింహులు తీవ్రమైన శ్వాసకోశ ఇబ్బంది, కాళ్ళ వాపుతో హాస్పిటల్ లో చేరారు. వైద్యులు పరీక్షించగా, ఆయన కాళ్ళలోని లోతైన సిరల్లో రక్తం గడ్డకట్టినట్లు గుర్తించారు. ఈ రక్తపు గడ్డలు ఊపిరితిత్తులకు సరఫరా అయ్యే రక్త నాళాల్లో అడ్డుపడటం వల్ల ఆయన పరిస్థితి విషమించడంతో అత్యంత క్లిష్టమైన చికిత్స

కార్డియాలజీ నిపుణులు డాక్టర్ ఇ. నిఖిల్ ప్రవీణ్ డాక్టర్ టి. నిషిత రెడ్డి వారి బృందం తక్షణమే ఈ క్రింది చికిత్సలు అందించారు:

థ్రాంబోలిసిస్ రక్తనాళాల్లో గడ్డకట్టిన రక్తాన్ని కరిగించడానికి అత్యాధునిక ' (ఎస్ టి కే )' ఇంజెక్షన్ ద్వారా 48 గంటలలో తక్షణ చికిత్స అందించారు.

కాళ్లలో గడ్డకట్టిన రక్తం గుండెకు లేదా ఊపిరితిత్తులకు చేరకుండా ఉండటానికి శరీరంలోని ప్రధాన సిరలో అత్యంత ఖచ్చితత్వంతో ' ఐ వి సి ఫిల్టర్'ను విజయవంతంగా అమర్చారు.

ఊపిరితిత్తులు, కాళ్ళ రక్తనాళాల్లో ఉన్న రక్తం గడ్డలు కరిగిపోయాయి. చికిత్స విజయవంతం కావడంతో పాటు, రోగి ఆరోగ్యం పూర్తిగా మెరుగుపడటంతో, సరిగ్గా ఒక నెల తర్వాత అమర్చిన ఆ ఫిల్టర్ ను కూడా వైద్యులు సురక్షితంగా తొలగించారు.

వైద్యుల సందేశం:ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ:

నరసింహులు విషయంలో థ్రాంబోలిసిస్ (ఐ వి సి) ఫిల్టర్ ప్రక్రియ ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషించింది. ఇప్పుడు ఆయన గుండె పనితీరు ( ఇఎఫ్ 55–60%) సాధారణ స్థితికి చేరుకుంది," అని తెలిపారు.అత్యాధునిక క్యాథ్ ల్యాబ్ నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉండటం వల్లే ఇలాంటి క్లిష్టమైన కేసులు సాధ్యమవుతున్నాయని శాంతిరామ్ హాస్పిటల్ మేనేజ్మెంట్ పేర్కొంది. ప్రాణాపాయం నుండి బయటపడినందుకు నరసింహులు ఆయన కుటుంబ సభ్యులు వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్లే స్కూల్స్ ద్వారాగా పిల్లల భవిష్యత్తుకు పునాదులు వేయడం శుభ పరిణామం

**ఉయ్యూరు 15.5.2026**




ప్లే స్కూల్స్ ద్వారాగా పిల్లల భవిష్యత్తుకు పునాదులు వేయడం శుభ పరిణామం – తెదేపా జాతీయ ఉపాధ్యక్షులు వై.వి.బి. రాజేంద్రప్రసాద్. ఉయ్యూరు మున్సిపాలిటీ,ఫ్లోరా స్కూల్ రోడ్ లో ఆలివ్ ప్లే స్కూల్ ద్వారా చిన్నపిల్లలకు విద్య తో పాటు మెచ్యూరిటీగా తీర్చిదిద్దుతున్న కీర్తి గారిని అభినందిస్తూ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన రాజేంద్రప్రసాద్ గారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ గారు మాట్లాడుతూ.... నేటి బాలలే రేపటి పౌరులు అనే విధంగా చిన్నపిల్లలకి చిన్నప్పటి నుంచి విద్యాబుద్ధులు నేర్పుతూ, నా వారి భవిష్యత్తుకు మనమే మంచి పునాదులు వేయాలని , ఇలా ప్లే స్కూల్ లో వారిని చేర్పడం ద్వారా వారు త్వరగా మెచ్యూర్ చెందుతారని రాజేంద్రప్రసాద్ గారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సై గుప్తా గారు, డాక్టర్ జాన్ డేవిడ్ గారి సతీమణి డాక్టర్ జ్యోతి గారు..... తదితరులు పాల్గొన్నారు

# ప్లాస్టిక్ రహితంగా అన్నమయ్య జిల్లా

రాయచోటి, మే 16:(ఉదయం ప్రతినిధి)

ప్లాస్టిక్ రహిత సమాజం.. ప్లాస్టిక్ రహిత జిల్లా మన లక్ష్యం కావాలని, స్వచ్ఛతను ప్రజలందరూ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ జిల్లా ప్రజలందరికీ పిలుపునిచ్చారు. శనివారం రాయచోటి పట్టణంలోని మున్సిపల్ ఆఫీస్ నుండి ఆర్టీసీ బస్టాండ్ కూడలి వరకు నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీలో పారిశుద్ధ కార్మికులు, అంగన్వాడీ వర్కర్లు, ఉద్యోగులతో పాటు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పాల్గొన్నారు. స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా 'ప్లాస్టిక్ రహిత రాష్ట్రం' అనే ఇతివృత్తంతో

జిల్లావ్యాప్తంగా కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతున్నదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రతి నెలా మూడవ శనివారాన్ని 'స్వచ్ఛ ఆంధ్ర డే'గా ప్రకటించినట్లు తెలిపారు. మే 2026 నెలకు సంబంధించి 'ప్లాస్టిక్ రహిత రాష్ట్రం' అనే ఇతివృత్తంతో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. దీనిలో భాగంగా జిల్లాలో ప్లాస్టిక్ నిర్మూలనకు కృషి చేయాలని కోరారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా అరికట్టడం, ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించడం మరియు వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, జిల్లా మొత్తాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చాలనేది మన దీర్ఘకాలిక లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. వ్యర్థాల నుండి సంపదను సృష్టించే 'గ్రీన్ షాప్స్' ద్వారా ప్రజలు పొడి వ్యర్థాలను ఇచ్చి నిత్యావసర వస్తువులను పొందే వినూత్న విధానాన్ని ప్రోత్సహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. వ్యాపారస్తులు ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని అదేవిధంగా వినియోగదారులు వస్తువులు కొనుగోలు చేయాలనుకున్నప్పుడు ఇంటి దగ్గర నుంచే బ్యాగులు తీసుకెళ్లాలన్నారు. దీంతో ప్లాస్టిక్ బ్యాగులు తిరిగి మన ఇంటికి రావని, మన పరిసరాలు అపరిశుభ్రం కావన్నారు. ప్లాస్టిక్ ను కాల్చి వేయడం వల్ల వాటి నుంచి వచ్చే రసాయనాలతో క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని మనకు ఎటువంటి చెడు వ్యసనాలు లేనప్పటికీ మనం చేస్తున్నటువంటి పనులు అపరిశుభ్రత వాతావరణం వల్ల జబ్బులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ విషయాలను ప్రతి ఒక్కరూ దృష్టిలో ఉంచుకొని ప్లాస్టిక్ నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. రాయచోటి ఆర్టీసీ బస్టాండ్ లోని పారిశుద్ధ్య పనులు, మరుగుదొడ్లు, బస్టాండ్ లోని వసతులను పరిశీలించారు. పారిశుద్ధ్య పనులు, ఇంకా మెరుగుపడాలని, వేసవికాలం దృష్టిలో ఉంచుకొని ప్రయాణికులు బస్టాండ్ ఆవరణంలో నడిచే ప్రదేశంలో గ్రీన్ మ్యాట్ ను ఏర్పాటు చేయాలని, చల్లని త్రాగునీరు, మరిన్ని ఫ్యాన్లను ఏర్పాటు చేయాలని, డస్ట్ బిన్ లను సరైన ప్రదేశాలలో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా క్లాత్ బ్యాగులను పంపిణీ చేశారు. అనంతరం మానవహారం గా ఏర్పడి ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం కొరకు సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, తాసిల్దార్ నరసింహ కుమార్,డిపిఓ రాధమ్మ,రాయచోటి మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి,ఆర్టీసీ డిఎం మహేశ్వర్ రెడ్డి,మున్సిపల్ సిబ్బంది, పబ్లిక్ హెల్త్ వర్కర్స్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం అమలుపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మదనపల్లిలోని కలెక్టర్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పరిశుభ్రమైన పరిసరాలు, ఆరోగ్యవంతమైన జీవన విధానం, వ్యర్థాల సమర్థ నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంచి, అన్నమయ్య జిల్లాను స్వచ్ఛ జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రతి నెల మూడవ శనివారాన్ని లి"స్వచ్ఛ దివస్"లిగా నిర్వహిస్తూ గ్రామాలు, పట్టణాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్వచ్ఛ సర్వేక్షణ్, ఈ-వేస్ట్ మేనేజ్‌మెంట్, సిటిజన్ ఫీడ్‌బ్యాక్, స్వచ్ఛ రథం, స్వచ్ఛ పథం, మ్యాజిక్ డ్రెయిన్స్ వంటి కార్యక్రమాలను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. పట్టణాల సుందరీకరణ, పాఠశాలల నుంచి వ్యర్థాల సేకరణ, ఎస్టీపీ/ఎన్ఎస్టీపీ నిర్వహణ, అవసరమైన స్థలాల సేకరణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి కమిషనర్ ప్రమీల, డీపీఓ రాధమ్మ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. జిల్లాలో వేగవంతమైన ప్రభుత్వ సేవలు, పారదర్శక సంక్షేమ పథకాల అమలుతో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో సేవల్లో వేగం నాణ్యత, పారదర్శకత పెంపొందించడంపై కలెక్టర్ పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం, ప్రభుత్వ సేవలను పారదర్శకంగా అందించడం, ప్రజా ఫిర్యాదులపై వెంటనే స్పందించడం, శాఖల పనితీరుపై ప్రజలకు అవగాహన కల్పించడం వంటి అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతి శాఖ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, ప్రజలకు అందుతున్న ప్రయోజనాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకొని, వాటిని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు తగిన సూచనలు జారీ చేశారు. పట్టణాలు, గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, రోడ్ల మరమ్మతులు, డ్రైనేజీ సమస్యల పరిష్కారంపై తదితర సేవలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గ్రామ సభల ద్వారా ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ప్రజలకు సురక్షితమైన మరియు అందుబాటులో ఉన్న రవాణా సేవలు అందించడంతో పాటు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచి, పంటలపై అవగాహన కార్యక్రమాలు, సాంకేతిక సలహాలు అందిస్తూ వారికి అండగా నిలవాలని తెలిపారు. విద్యా శాఖ అధికారులు పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపు, విద్యార్థులు--ఉపాధ్యాయుల హాజరుపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. "బడి పిలుస్తోంది" కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి డ్రాపౌట్స్ తగ్గించాలని, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉత్తీర్ణత శాతం పెంపునకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం పదిలం

లి తుగ్గలి,జొన్నగిరి పోలీస్ స్టేషన్ నందు స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించిన పోలీసులు.

తుగ్గలి:ఉదయం న్యూస

: పరిసరాల పరిశుభ్రత తోనే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని తుగ్గలి,జొన్నగిరి ఎస్సైలు నరేష్,మల్లికార్జున లు తెలియజేశారు. శనివారం రోజున తుగ్గలి మరియు జొన్నగిరి పోలీస్ స్టేషన్ల యందు తుగ్గలి ఎస్ఐ నరేష్,జొన్నగిరి ఎస్సై మల్లికార్జునలు తమ పోలీస్ సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్ ప్రాంగణం యందు స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని వారు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సైలు వేరువేరుగా మాట్లాడుతూ మనం నివసించే పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మెరుగైన ఆరోగ్యం ఉంటుందని వారు తెలియజేశారు. అదేవిధంగా ప్రజలందరూ తమ పరిసర ప్రాంతాలను,గ్రామ వీధులను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఎటువంటి అంటువ్యాధులు ప్రబలకుండా ఆరోగ్యాన్ని సంరక్షించుకోవచ్చని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుగ్గలి,జొన్నగిరి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెట్టికోటలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం...

కొలిమిగుండ్ల మే 16 ఉదయం న్యూస్

కొలిమిగుండ్ల మండలంలోని పెట్టికోట గ్రామంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు స్పెషల్ ఆఫీసర్ చంద్రమౌళీశ్వర గౌడ్ అధ్యక్షతన శనివారం నాడు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్మికులకు పనిముట్లు, యూనిఫామ్ క్లాత్, హ్యాండ్ గ్లౌజులు మరియు గ్రామంలో ఉన్న ఇంటింటికి చెత్త సేకరణ కోసం ప్రజలకు చెత్తబుట్టలను పంపిణీ చేశారు. పెట్టికోట గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని స్పెషలాఫీసర్ చంద్రమౌళీశ్వర గౌడ్ గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. అంతేకాకుండా తడి చెత్తను పొడి చేతను ఇంటి వద్దనే వేరు చేసి గ్రామ ప్రజలు పారిశుద్ధ కార్మికులకు అందజేయాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు గొంగటి హుస్సేన్ రెడ్డి, గొంగటి నారాయణరెడ్డి, నాగిరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, పంచాయతీ అధికారులు ఎన్ సుబ్బారావు, జి బాలాజీ మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణంలో నాణ్యత తప్పనిసరి

తుగ్గలి:ఉదయం న్యూస్:

కూటమి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో "పల్లె పండుగ" కార్యక్రమం ద్వారా కూటమి ప్రభుత్వం గ్రామాలలో మాలిక వసతులను బలోపేతం చేయడానికి రోడ్డు నిర్మాణాలను చేపట్టింది. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా రోడ్డు నిర్మాణాలను చేపట్టిన గ్రామాలలో శనివారం రోజున అధికారులు తనిఖీలు చేపట్టారు. తుగ్గలి మండల పరిధిలోని గల గిరిగేట్ల,తుగ్గలి,రాంపురం గ్రామాల యందు నిర్మించిన సిసి రోడ్లను పత్తికొండ ఏపీడి లక్ష్మన్న,క్వాలిటీ కంట్రోల్ జేఈ మాధవ ప్రసాద్, పిఆర్ఏఈ వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ తనిఖీలో భాగంగా వారు రోడ్డు నాణ్యతను,పొడవు,వెడల్పులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు నిర్మాణంలో నాణ్యతే ప్రామాణికంగా తీసుకొని రోడ్ల నిర్మాణాన్ని చేపట్టాలని వారు తెలియజేశారు. రోడ్ల నిర్మాణ నాణ్యత విషయంలో లోపాలు ఏర్పడితే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈసీ రాజశేఖర్,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు రవి, కుమార్,ఫీల్డ్ అసిస్టెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్లిక్ భూతాన్ని తరిమి భవితరాలకు ఆరోగ్యానిద్దాం: రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

అమరావతి, ఉదయం న్యూస్

పెనుకొండ-శ్రీసత్యసాయి మన ఇంటి నుంచి, మన గ్రామ నుంచి ప్లాస్టిక్ భూతాన్ని తరిమేద్దామని, కాలుష్యాన్ని నివారించి, భావితరాలకు ఆస్తులే కాదు ఆరోగ్యాన్ని కూడా ఇద్దామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ,చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, ప్లాస్టిక్ కవర్లను,వస్తువుల వాడాకానికి దూరంగా ఉండాలని అన్నారు. చెత్త మీద పన్ను రద్దు చేసి, అదే చెత్తతో సంపద సృష్టిస్తున్న ఘనత సీఎం చంద్రబాబునాయుడిదన్నారు. పెనుకొండ పట్టణంలోని గాంధీ సర్కిల్ లో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. స్వచ్ఛంధ్ర-స్వర్ణాంధ్ర కోసం సీఎం చంద్రబాబునాయుడు రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. ప్రజల ఆరోగ్యానికి, గ్రామాల్లో పరిశుభ్రతకు సీఎం చంద్రబాబు ప్రాధాన్యమిస్తూ స్వచ్ఛంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్లాస్టిక్ వినియోగంతో అటు ఆరోగ్యం, ఇటు పర్యావరణం తీవ్రంగా దెబ్బతింటోందన్నారు. ఇళ్లోకి, గ్రామాల్లోకి ప్లాస్టిక్ కవర్లు, ఇతర వస్తువులు రాకుండా చేయడంలో మహిళలే కీలకమన్నారు. మన భావితరాలకు ఆస్తులతో ఆరోగ్యాన్ని కూడా ఇవ్వాలని పిలుపునిచ్చారు. గత పాలకులు చెత్త మీద పన్ను వేసి, ప్రజలపై ఆర్థిక భారంగా మోపారన్నారు. సీఎం చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే చెత్త పన్ను రద్దు చేసి, అదే చెత్త ద్వారా సంపద సృష్టిస్తున్నారన్నారు. చెత్తతో వర్మీ కంపోస్ట్, ఇతర సేంద్రీయ ఎరువులను తయారు చేస్తున్నారన్నారు. స్వచ్ఛ రథాల ద్వారా ప్లాస్టిక్, ఇనుము, ఇతర వ్యర్థాలు సేకరించి, ప్రజలకు నిత్యావసర సరుకులు అందజేస్తున్నారన్నారని మంత్రి సవిత తెలిపారు. ప్రజలంతా ప్లాస్టిక్ నివారణకు సహకరించాలని పిలుపునిచ్చారు. ప్రతి షాపు వద్ద మున్సిపల్ అధికారులు ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను తెలిపే ప్లేక్సీలు, స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని మంత్రి సవిత ఆదేశించారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి...

కొలిమిగుండ్ల మే 16 ఉదయం న్యూస్

సంజామల మండల కేంద్రంలో ఇవాళ రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పర్యటించారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి స్థానిక టిడిపి నాయకులు పూలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి స్థానికంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఆస్పత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు గురించి మంత్రి రోగులను అడిగి తెలుసుకున్నారు. రోగులకు మంచి వైద్య సేవలు అందించాలని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి డాక్టర్లకు సూచించారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో కంటే కూటమి ప్రభుత్వంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బత్తుల వెంకట ప్రతాపరెడ్డి, సురేష్ రెడ్డి, శంకర్ రెడ్డి, మంచాల మద్దిలేటి రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ఇంకా తదితర నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## సమాధాన్ సమరోహ - 2026ను విజయవంతం చేయండి

న్యాయమూర్తి సయ్యద్ జియా ఉద్దీన్ వెల్లడి

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, మే 16 :** సుప్రీంకోర్టులో పెండింగ్ లో ఉన్న కేసుల నిమిత్తం దేశవ్యాప్త మధ్యవర్తిత్వ న్యాయం కోసం, సమన్వయ కార్యక్రమంలో భాగంగా పిడుగురాళ్ల పట్టణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి వారి ఆదేశాననుసారం, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, గుంటూరు వారి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ మరియు సివిల్ జడ్జి ( సీనియర్ డివిజన్ ), గుంటూరు న్యాయమూర్తి సయ్యద్ జియాఉద్దీన్, పిడుగురాళ్ల మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ వారి ఆధ్వర్యంలో సమాధాన్ సమారోహ - 2026 కార్యక్రమంను విజయవంతంగా నిర్వహించడం కోసం భారత సుప్రీంకోర్టులో కేసులు పెండింగ్ లో ఉన్న అర్హులైన కక్షిదారులు తమ వివాదాలను స్నేహపూర్వకంగా స్వీకరించుకోవటానికి ఇష్టపడేవారు, 2026 ఆగస్టు 21, 22, 23, తేదీలలో జరగనున్న ప్రత్యేక లోక్ అదాలత్ లో తమ కేసులను పరిశీలనకు తీసుకురావడం కోసం, ది.31-05-2026 లోపు స్థానిక పిడుగురాళ్ల పోలీస్ స్టేషన్ నందు నిర్దేశించిన గూగుల్ ఫారం ను పూర్తి చేసి తమ అంగీకారాన్ని తెలియజేయాలని, నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ యొక్క పథకాలు గురించి, న్యాయ అవగాహన సదస్సు శనివారం పిడుగురాళ్ల పోలీస్ స్టేషన్ నందు జరిగింది. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్లు వడ్లమూడి నాగార్జున, టి. ఫణికుమార్, పిడుగురాళ్ల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీరామ్ వెంకట్రావు, యస్ ఐ దాసరి శివ నాగరాజు, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్లు పి. హనుమంతరావు, స్టాలిన్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విజయవంతం చేసిన పారా లీగల్ వాలంటీర్లకు, పిడుగురాళ్ల పట్టణ పోలీస్ సిబ్బందికి, మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్ పర్సన్ న్యాయమూర్తి టి. ప్రవళిక కు కృతజ్ఞతలు తెలియజేశారు.

తాడిపత్రిలో అంగరంగ వైభవంగా ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి జన్మదిన వేడుకలు...

తాడిపత్రి మే 16 ఉదయం న్యూస్

తాడిపత్రి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇవాళ ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి 43వ జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. నియోజకవర్గం నుండి టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. టిడిపి అభిమానులు క్రేన్ సహాయంతో పెద్ద పూలదండను ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డికి వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేయడానికి యువకులు పోటీపడ్డారు. ఎమ్మెల్యే కూడా అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకుడు ఎస్ వి. రవీంద్రారెడ్డి, మైత్రి మల్లికార్జున రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రంగనాథరెడ్డి,బుల్లెట్ లింగమయ్య, పరమేష్, విజయ్ కుమార్, ఇంకా తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కోట నెమలిపురి లో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర

ప్రతిజ్ఞ చేసిన డాక్టర్ ఆర్. శ్రీనివాస్, తదితరులు

రాజుపాలెం, ఉదయం న్యూస్, మే 16 :

పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం కోట నెమలిపురి గ్రామంలో ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ ఆర్. శ్రీనివాస్ ఆధ్వర్యంలో 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" మరియు ' సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన

స్వర్ణాంధ్ర -స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా మూడో శనివారం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం పై కోట నెమలిపురి గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ ఆర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల భవిష్యత్తులో తీవ్ర పర్యావరణ, ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు . "ప్లాస్టిక్ ను అరికట్టాలి -పర్యావరణాన్ని కాపాడాలి "అనే నినాదంతో ర్యాలీలు నిర్వహించి అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఆసుపత్రి ఆవరణలో ఔషధ మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తిరుపతయ్య, వివి కోటేశ్వరరావు, శ్రీనివాస్ రావు, మార్తమ్మ, ఎస్ లక్ష్మీనారాయణ ఫార్మసిస్ట్, విద్యార్థులు, గ్రామ పెద్దలు సరోజిని, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు: కరీంనగర్ సిపి గౌష్ ఆలం

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

రానున్న బక్రీద్ పండుగను పురస్కరించుకుని కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు. శనివారం నాడు కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో విశ్వ హిందూ పరిషద్ బజరంగ్ దళ్,గోరక్ష ప్రముఖ్ తదితర హిందూ మత సంఘాల ప్రతినిధులతో కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఒక ముఖ్యమైన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ.పండుగ వేళ ఎవరైనా చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే సహించేది లేదని స్పష్టం చేశారు. పశువుల అక్రమ రవాణా లేదా గోవధకు సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా,తక్షణమే పోలీసులకు తెలియజేయాలే తప్ప చట్టాన్ని ఉల్లంఘించ కూడదని హెచ్చరించారు. అలా కాదని చట్టాన్ని అతిక్రమిస్తే,తెలంగాణ గోవధ నిషేధ మరియు జంతు సంరక్షణ చట్టం,1977 ప్రకారం కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని తేల్చి చెప్పారు.

వ్యూహాత్మక ప్రాంతాలలో 6 చెక్‌పోస్టులు

పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా 121 చెక్‌పోస్టులు,52 అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులు పనిచేస్తున్నాయని..కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేకంగా 6 చోట్ల చెక్‌పోస్టులను ఏర్పాటు చేసినట్లు సీపీ వెల్లడించారు.

చెక్‌పోస్టుల వివరాలు:

కరీంనగర్ రూరల్ లోని ముగ్ధంపూర్
కరీంనగర్ కొత్తపల్లి మండలం చింతకుంట,
చొప్పదండి మండలం ఆర్నకొండ,
గంగాధర మండలం తుర్కాసినగర్,
తిమ్మాపూర్ మండలం రేణికుంట,
హుజురాబాద్‌లోని పరకాల క్రాస్ రోడ్డు,

రెండు వారాల పాటు ఆకస్మిక తనిఖీలు:

ఈ చెక్‌పోస్టుల వద్ద శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా సరిపడా పోలీసు సిబ్బందిని కేటాయించామని, రానున్న రెండు వారాల పాటు నిరంతరం మరింత పటిష్ట భద్రతను కొనసాగిస్తామని సీపీ తెలిపారు

చెక్‌పోస్టుల వద్ద అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని చెప్పారు.

చట్టాన్ని ఉల్లంఘించి పశువుల అక్రమ రవాణాకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు, రవాణాకు ఉపయోగించిన వాహనాలను కూడా సీజ్ చేస్తామని సీపీ హెచ్చరించారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణే పోలీసుల ప్రథమ ప్రాధాన్యతని, అందరూ పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం కోరారు.

ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, ఇన్స్పెక్టర్లు రాంచందర్ రావు, సృజన్ రెడ్డి, హిందూ సంఘాల పెద్దలు ఉట్కూరి రాధాకృష్ణ రెడ్డి, రమేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యాలయంలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గ ఇంచార్జిలు, అబ్జర్వర్ల కీలక సమావేశం:

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

ఈ సమావేశంలో పాల్గొన్న కరీంనగర్ పార్లమెంట్ కోఆర్డినేటర్ కూన శ్రీశైలం గౌడ్,మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ,కరీంనగర్ డిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,సిరిసిల్ల డిసిసి అధ్యక్షుడు,సంగీతం శ్రీనివాస్ , కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు, అంజన్ కుమార్ ,కెకె మహేందర్ రెడ్డి,ఒడితల ప్రణవ్ నియోజకవర్గ కోఆర్డినేటర్స్ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, దుధం వెంకట రమణ,బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మహమ్మద్ ఖాజా ఫక్రుద్దీన్, ఆదేం రాజ్ దేఖపతి,సౌజన్య గౌడ్ పాల్గొన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో పార్టీ సంస్థాగత అభివృద్ధి పై చేయాల్సిన కార్యక్రమాల పై చర్చ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు కార్యక్రమాలు ప్రజల్లోకి వృస్థంగా తీసుకెళ్లడం లాంటి అంశాలపై చర్చ.

కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో డిసిసి అధ్యక్షులు మండలాల వారిగా పార్టీ సమావేశాలు ఏర్పాటు చేయాలని సమావేశంలో చర్చ.ఎస్ఐఆర్ ఓటరు జాబితా సవరణ పై నియోజకవర్గ ఇంచార్జిలు,కోఆర్డినేటర్ లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నియోజకవర్గాల వారిగా వరి ధాన్యం కొనుగోలు లో ఇబ్బందులు లేకుండా పార్టీ నేతలు క్రియాశీలకంగా పని చేసేలా చర్యలు.పార్టీలో ముందు నుండి క్రియాశీలంగా ఉన్న వారికి గుర్తింపు ఇవ్వాలినామినేటెడ్ పార్టీ పదవుల్లో పార్టీ నిర్ణయించిన విధంగా మూడు సంవత్సరాలు అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి.

# బండి సంజయ్ తన కుమారుడిని పోలీసులకు అప్పగించాలి

## ఆయనకు సహాయం చేయాలనుకుంటే పోక్సో కేసు పెట్టం కదా: సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

కుమారుడి విషయంలో కేంద్రమంత్రి బండి సంజయ్ తీరు నైతికంగా తప్పు అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఆయన తన కుమారుడిని స్వయంగా తీసుకొచ్చి పోలీసులకు అప్పగించాలని సూచించారు.కుమారుడి తప్పిదం వల్ల సంజయ్‌కు తలవంపులు వచ్చాయన్నారు.సంజయ్ ధైర్యంగా నిలబడి విచారణ ఎదుర్కోవాలి తప్ప పారిపోకూడదన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మహిళలపై జరుగుతున్న నేరాలను నియంత్రించామని సీఎం చెప్పారు. ఈ నెల 8 రాత్రి మైనర్ బాలిక తల్లి పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ ఫిర్యాదు ఇచ్చారని, 9న విచారణ ప్రారంభించి సెక్షన్లు మార్చి కేసు నమోదు చేసినట్లు వివరించారు. ప్రధాని మోదీ పర్యటనకు భద్రత కోసం 10 వేల మంది పోలీసులు పనిచేశారని, పర్యటన ముగిసిన తరువాత 11వ తేదీన సెక్షన్లు సవరించి వెంటనే నోటీసులు జారీ చేశారని తెలిపారు. సంజయ్ కుమారుడి ఫిర్యాదు, అమ్మాయి తల్లి ఫిర్యాదును బేరీజు వేసుకుని..అమ్మాయి స్టేట్‌మెంట్‌ను తీసుకొని పోలీసులు నోటీసులు ఇచ్చారని పేర్కొన్నారు. ప్రభుత్వం తొందరపడి ఉంటే వెయ్యి మంది పోలీసులతో ఇంటిమీద పడ్డారంటూ అంతా విమర్శించే వారని అన్నారు. మైనర్ బాలిక కేసులో ఎటు పడితే అలా చేయడానికి వీల్లేదన్నారు.బండికి సహాయం చేయాలంటే పోక్సో కేసు పెట్టం కదా,పోక్సో కేసు పెట్టామంటేనే మా కమిట్మెంట్ ఏంటో తెలుస్తుంది కదా అని సీఎం వ్యాఖ్యానించారు.బండి సంజయ్, బీఆర్ఎస్ మధ్య ఎక్కడ చెడిందో తనకు తెలియదన్నారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనాన్ని వ్యతిరేకించడం వల్లనే సంజయ్‌పై కేటీఆర్ కోపంతో ఉన్నట్లున్నారని వ్యాఖ్యానించారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఇప్పుడు పోలీసు ఆఫీసర్ కాదని గుర్తుంచుకోవాలన్నారు. పోక్సో కేసు పెడితే బెదిరించినట్లా? లేక బాధితురాలి పక్షాన ఉన్నట్లా? అని ప్రశ్నించారు. డిసెంబరుకు ముందు జరిగిన ఘటనపై ఫిర్యాదు వచ్చిందని, 4 నెలలు వెనక్కి వెళ్లి అప్పటి ఘటనలను విచారించాలంటే సమయం పడుతుందని చెప్పారు. నోటీసులపై స్పందించకపోతే పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారన్నారు. తనను జైల్లో పెట్టిన కేసీఆర్ కుటుంబం పట్ల తాను కఠినంగా వ్యవహరించలేదని తెలిపారు.తాను సత్రం నడపడం లేదని, ప్రభుత్వాన్ని నడుపుతున్నానని వ్యాఖ్యానించారు. సినిమా వాళ్లు,రాజకీయ నాయకులు ఎవరైనా తనకు మినహాయింపులు లేవని స్పష్టం చేశారు.

# కరీంనగర్ అభివృద్ధికి 895 కోట్లు: కేంద్రం పచ్చజెండా

**కరీంనగర్ ప్రతినిధి,ఉదయం న్యూస్**

కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం 895 కోట్లతో ప్రతిపాదించిన మూడు ప్రాజెక్టులకు అర్బన్ చాలెంజ్ ఫండ్ కింద సూత్రప్రాయ ఆమోదం తెలిపింది. కేంద్ర మంత్రి సంజయ్ కుమార్ చొరవతో రహదారులు వరద నివారణ, వ్యర్థాల నిర్వహణ పనులకు ఈ నిధులు అందనున్నాయి. ప్రాజెక్టుల క్షేత్రస్థాయి పరిశీలనకు కేంద్ర అధికారుల బృందం నగరానికి రానుంది మంత్రి సంజయ్ కృషితో కరీంనగర్ మోడల్ సిటీగా మారనుందని అధికారులు తెలిపారు.

# ఆర్థిక ఇబ్బందుల్లో బద్వేలు సీనియర్ జర్నలిస్ట్ కేపీఎం భాస్కర్

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

కడప జిల్లా బద్వేలు నుండి సీనియర్ జర్నలిస్ట్ కే పి ఎం భాస్కర్ విన్నపము నేను గత 36 సంవత్సరాలుగా పత్రిక విలేకరిగా పనిచేస్తున్నాను ఈనాడు ఆంధ్రజ్యోతి ఆంధ్రప్రభ ఇండియన్ ఎక్స్ప్రెస్ ఉదయం ఆంధ్రభూమి తదితర పత్రికలలో బద్వేల్ కేంద్రంగా పత్రికా విలేకరిగా పనిచేయడం జరిగింది ఇప్పుడు నా వయసు 60 సంవత్సరాలు రెండు సంవత్సరాల క్రితం నాకు పక్షపాతం వచ్చి ఎడమ కాలు ఎడమ చేయి పడిపోయినది అప్పటినుంచి నేను మంచానికి పరిమితమయ్యాను ఇప్పటికే 8 లక్షల రూపాయలు ఖర్చు అయినది అంతేకాక 10 నెలల క్రితం గుండెపోటుకు గురయ్యాను కడప హోలిస్టిక్ ఆసుపత్రిలో దాదాపు 70000 రూపాయలు ఖర్చు అయినది కానీ ఆపరేషన్ ఫెయిల్ అయింది మందులు వాడమని డాక్టర్లు చెప్పడం జరిగింది . ఆపరేషన్ చేయించాలంటే దాదాపు 8 లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది అని డాక్టర్లు తెలిపారు హైదరాబాద్ బెంగళూరు మద్రాసు ప్రాంతాల్లో ఆపరేషన్ చేస్తారని చెప్పారు కానీ నాకు అంత ఆర్థిక స్తోమత లేదు మందులు కొనుగోలుకే గత రెండు వారాలుగా ఇబ్బందులు పడుతున్నాను ప్రస్తుతం నా వద్ద డబ్బులు లేవు అంతేకాక నా శ్రీమతి గత ఆరు సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుంది నెల్లూరు మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స చేయించాను ఇప్పుడు ఆమెకు వెన్నుముక క్యాన్సర్ వచ్చింది గత మూడు నెలలుగా నెల్లూరు మెడికవర్ ఆసుపత్రిలో చూపిస్తున్నాను కానీ పెద్దగా ఉపయోగం లేదు తమరికి వీలు ఉంటే ఆర్థిక సహాయం చేయగలరు భవదీయుడు కెపిఎం భాస్కర్ వెటరన్ జర్నలిస్ట్ బద్వేలు నా పే ఫోన్ నెంబర్ 9492837359

# ఫుట్ పాతలు ఆక్రమిస్తే చర్యలు తప్పవు?

**సిద్దిపేట ప్రతినిధి,ఉదయం న్యూస్**

సిద్దిపేట పట్టణంలో పాదచారులకు ఇబ్బందిగా మారిన ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగించడానికి మున్సిపల్, ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా ప్రత్యేక డ్రైవ్స్ నిర్వహించడం జరిగింది. కమిషనర్ అశ్రిత్ కుమార్ ఆదేశాలమేరకు టౌన్ ప్లానింగ్ సిబ్బంది,ఎన్ఫోర్స్మెంట్ బృందం ఫుట్ పాత్ లను ఆక్రమించి వ్యాపారం చేస్తున్నటువంటి అడ్వర్టైజ్మెంట్ బోర్డులు, తోపుడు బండ్లు, ఫుట్ పాత్ పైకి వాహనాలు ఎక్కించే స్టాండ్లు,టీ స్టాండ్,ఫ్లెక్సీలు తొలగించారు.పాదాచారుల కొరకు నిర్మించినటువంటి ఫుట్ పాత్ లను ఆక్రమించినట్లయితే చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు.

ఫుట్ పాత్ లను ఆక్రమించి ఎవరైనా వ్యాపారాలు నిర్వహించినట్లయితే జరిమానాలు తప్పవన్నారు. ప్రతివారం ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపుకై మున్సిపల్ మరియు పోలీస్ శాఖ వారు సంయుక్తంగా ప్రత్యేక డ్రైవ్ లను నిర్వహించడం జరుగుతుందని సూచించారు. పాదచారుల సౌకర్యంతో పాటు ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ఫుట్‌పాత్‌పై ఆక్రమణలను తొలగిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. మరియు కమిషనర్ ఆదేశాలమేరకు శుక్రవారం రోజున పట్టణంలోని పలు దుకాణాలు,హోటల్లు,చికెన్ సెంటర్లలో ప్లాస్టిక్ నిషేధం కొరకై తనిఖీలు నిర్వహించగా పలు వ్యాపారస్తులు వద్ద లభ్యమైనటువంటి ప్లాస్టిక్ కవర్లు,ప్లేట్లు,గ్లాసులు తనిఖీ చేసి జరిమానాలు విధించారు.మొత్తం 5200 రూపాయలు జరిమానా విధించారు.

మరియు ఉదయాన్నే 16 వార్డు రేణుక నగర్ లో నీరు నిలిచిపోతున్నాయన్న ఫిర్యాదు మేరకు కమిషనర్ అశ్రిత్ కుమార్ వెళ్లి పరిశీలించారు.ఇంటి మురుగునీరు బయట రోడ్డుపైకి వెళ్లడం వలన నీరు నిలిచిపోయి వాహనదారులకు చుట్టుపక్కల గృహవాసులకు తలెత్తుతున్నందున వెంటనే దగ్గరలో ఉన్నటువంటి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు మురుగు నీటిని అనుసంధానం చేయాలని త్వరలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్ వేస్తామని కాలనీవాసులకు కమిషనర్ తెలిపారు. అనంతరం పట్టణంలోని 2 వార్డులో విద్యుత్ దీపాల సమస్య ఉందన్న ఫిర్యాదు మేరకు కమిషనర్ అశ్రిత్ కుమార్ వెళ్లి పరిశీలించారు.ఫిర్యాదు మేరకు వార్డులో పర్యటిస్తున్న సమయంలో నీరు వృధాను గమనించి వెంటనే వారికి అవగాహన కల్పించడం జరిగింది.ఎవరు కూడా మంచి నీటిని వృధా చేయకూడదని నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు.

# రోడ్ నిర్మాణ పనులు పరిశీలించిన: కలెక్టర్ కె. హైమావతి

**హుస్నాబాద్ ప్రతిని, ఉదయం న్యూస్**

హుస్నాబాద్ నుండి కొత్తపల్లి వరకు 77.20కోట్లతో నాలుగు వరసల రోడ్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

రోడ్ వెంబడి చెట్లు కటింగ్, పొదల తొలగింపు ప్రక్రియ దాదాపు పూర్తి అయిందని ఎలక్ట్రిక్ స్తంభాల షిఫ్టింగ్ పనులు సైతం వేగంగా కొనసాగుతున్నట్లు తెలిపారు. మున్సిపల్ కమిషనర్, కాంట్రాక్టర్ జాయింట్ పర్యవేక్షణ చేసి మున్సిపల్ ప్రాంతాల్లో పెండింగ్ లో ఉన్న చెట్లు కటింగ్,మార్నింగ్ చేసిన వరకు నివాసాలను తొలగించే ప్రక్రియ పూర్తి చెయ్యాలని ఆదేశించారు. రోడ్ పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్ణిత కాల వ్యవధిలోపు నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట ఆర్డీఓ రామ్మూర్తి, తహసిల్దార్ లక్ష్మా రెడ్డి, విద్యుత్ శాఖ డిఈ, తదితరులు ఉన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఉదయం న్యూస్**

ధాన్యం సేకరణ ప్రక్రియలో నిమగ్నమైన అధికారులు అప్రమత్తంగా ఉండి క్షేత్ర స్థాయిలో కొనుగోళ్ళ ప్రక్రియ వేగవంతం అయ్యేలా పర్యవేక్షణ చేయాలని,ధాన్యం తరలింపు,ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీలో జాప్యం లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం,వాహనాల ద్వారా ధాన్యం తరలింపు, హమాలీల సంఖ్య పెంచి అన్ లోడింగ్ చేయడం,ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ, రైతులకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలపై శనివారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ఆర్డీఓలు,పౌర సరఫరాలు,వ్యవసాయ, సహకార శాఖ,గ్రామీణాభివృద్ధి శాఖ, రవాణా,మెప్మా, మార్కెటింగ్,మార్క్ ఫెడ్,కార్మిక శాఖ అధికారులు,అన్ని మండలాల ప్రత్యేకాధికారులు, తహసీల్దార్లు, ఏపీఎం లు, ప్యాక్స్ సెక్రటరీలతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తూకం వేయడం, తూకం వేసిన ధాన్యాన్ని మిల్లులకు, గోదాములకు తరలించడంపై అధికారులు దృష్టి సారించి, క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, కొనుగోళ్ళ ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నుండి తూకం వేసిన ధాన్యం బస్తాలను తరలించేందుకు సరిపడా వాహనాలు అందుబాటులో ఉండేలా చూడాలని,వాహనాలు సమకూర్చకపోతే సంబంధిత కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో డిమాండ్ కు అనుగుణంగా వాహనాలు సమకూర్చాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం లోడింగ్ కోసం, మిల్లులు, అపరల్ పార్క్ లో ధాన్యం అన్ లోడింగ్ చేయడం కోసం హమాలీల కొరత లేకుండా చూడాలని, హమాలీల సంఖ్యను డిమాండ్ కు అనుగుణంగా పెంచి, ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. హమాలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు.

# నవోదయలో సీట్లు కైవసం చేసుకున్న బ్రిలియంట్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు.

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**

ప్రతిభను వెలికి తీసి ప్రయోజకులుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం :- ప్రిన్సిపల్ మురళీమోహన్ మలిశెట్టి. శిరివెళ్ల (నంద్యాల, బొమ్మల సత్రం):- నంద్యాల పట్టణంలోని ద్వారకామయి కాంప్లెక్స్ బొమ్మల సత్రంలో వెలసినటువంటి బ్రిలియంట్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో జరిగినటువంటి నవోదయ ప్రవేశ పరీక్షల్లో తమ ప్రతిభను చాటుకున్నారు. చిక్కుడు వెంకట లహరి, పటాన్ నాజియ బాలికలు నవోదయలో 6వ తరగతి ప్రవేశం కోసం దేశవ్యాప్తంగా జరిగినటువంటి ఎంట్రన్స్ పరీక్షల్లో తిరుగులేని విజయాన్ని సొంతం చేసుకుని తమ బ్రిలియంట్ స్టాండర్డ్ మెమోరీతో బనవాసి నవోదయలో సీట్లను సుస్థిరం చేసుకున్నారు. నిష్ఠాతులైన అధ్యాపకులు ఉత్తమ విద్య అత్యుత్తమ క్రమశిక్షణ విలువలు విశ్వసనీయతకు బ్రిలియంట్ కోచింగ్ సెంటర్ నిలయంగా మారిందని ప్రిన్సిపాల్ మురళీమోహన్ మలిశెట్టి గారు పేర్కొన్నారు. తమ బ్రిలియంట్ కోచింగ్ సెంటర్లో ఐఐటి, నీట్, సివిల్, ఫౌండేషన్, నవోదయ, సైనిక్, ఆర్ ఎం ఎస్ వంటి ప్రవేశ పరీక్షలకు సన్నద్ధం అయ్యేవిధంగా నాలుగవ తరగతి నుండి పదవ తరగతి వరకు సిలబస్ అర్థమయ్యే పద్ధతిలో నూతన టెక్నాలజీకి అనుగుణంగా బోధిస్తున్నట్లు తెలిపారు. సాధారణ టెస్టులు మాక్ టెస్ట్ లు గ్రాండ్ టెస్టులతో విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులతో సమావేశం నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు చిన్నారుల ప్రతిభను వెలికి తీస్తున్నామని అన్నారు. పచ్చని చెట్లు ఆహ్లాదాన్ని పంచే కాలుష్య రహిత వాతావరణం రక్షణ కవచంలా క్యాంపస్ అనుభవజ్ఞులైన నిష్ఠాతులైన అధ్యాపకులచే విద్యాబోధనతో బ్రిలియంట్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు పలు ప్రవేశ పరీక్షల్లో జైత్ర యాత్ర కొనసాగిస్తూ విజయభావుట ఎగురవేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొన్నారు.

# జాతీయ డెంగ్యూ దినోత్సవం

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**

మండల కేంద్రమైన బ్రహ్మంగారిమఠంలోని ప్రాథమిక వైద్యశాల నుంచి డాక్టర్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందిచే ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో మెడికల్ ఆఫీసర్ సంపత్ కుమార్ తో పాటు హెల్త్ అసిస్టెంట్లు మాధవ ,వెంకటరెడ్డి,ల్యాబ్ టెక్నీషియన్ రమణ కుమార్,స్టాఫ్ నర్స్ లలితమ్మ,ఫిమేల్ హెల్త్ అసిస్టెంట్లు జోత్స్న,విజయ లక్ష్మి అలాగే ఆశా వర్కర్లు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పంచ వృత్తులతోపాటు విశ్వబ్రాహ్మణ/ విశ్వకర్మ ఒకే కుల జనాభాగా ప్రకటించి, పాలక మండలి వెంటనే ఏర్పాటు చేస్తాం

**ఉదయం న్యూస్ వనపర్తి**

బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విశ్వకర్మ జాక్ ఆధ్వర్యంలో శనివారం రోజున రాష్ట్ర రవాణా మరియు వెనకబడిన తరగతుల సంక్షేమ మంత్రి గౌ పొన్నం ప్రభాకర్ , రాష్ట్ర వెనకబడిన తరగతుల సంక్షేమ సలహాదారులు గౌ వి.హెచ్. హన్మంతరావు గారు. బి సి కమిషన్ చైర్మన్ గౌ జి. నిరంజన్ మరియు కమిటీ సభ్యులకు
రాష్ట్ర విశ్వకర్మ జాక్ కమిటీ చైర్మన్ రాయబండి పాండురంగాచారి, వైస్ చైర్మన్ నందిపేట రవిందర్ ఆధ్వర్యంలో రాష్ట్ర విశ్వకర్మలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను వారి దృష్టికి తేవడం జరిగింది . రాష్ట్రంలోనున్న విశ్వకర్మ /విశ్వబ్రాహ్మణ సంఘాలన్నీ కలిసి జేఏసీ ఏర్పడడం శుభ పరిణామం అని మంత్రి పొన్నం ప్రభాకర్ సంతోషాన్ని వ్యక్తం చేశారు .
ఈ సందర్భంగా ముఖ్యమైన సమస్యలు
1)రాష్ట్రంలో చేపట్టిన కులగణనలో మా విశ్వకర్మలను, విశ్వబ్రాహ్మణ /విశ్వకర్మ కుల జనాభా క్రింద ప్రకటించకుండా, వృత్తులవారిగాఉన్న మా పంచవృతులను,కులాల జనాభాగా విడివిడిగా విడదీసి ప్రకటించడం వల్ల మా విశ్వకర్మ కులం జనాభా తక్కువ సంఖ్యగా చూపబడడం చేత. వెంటనే ఒకే కులంగా, ఒకే జనాభాగా గజిట్ ఇవ్వాలనికోరాము .2)ఇటీవల 18కులాల కార్పొరేషన్లను ప్రకటించారు అందుకుప్రభుత్వానికి మా అభినందనలుతెలుపుతూ మా విశ్వకర్మలకు కూడా వెంటనే కార్పొరేషన్ పాలకమండలిని ప్రకటించాలని కోరాము.ఇందుకు వారు సానుకూలతను తెలుపుతూ త్వరలో ఒకే కులంగా ఒకే జనాభాతో పాటు,కార్పొరేషన్ ఏర్పాటుకు చర్యలు చేపడతమని హామీ ఇచ్చారు . ఈ సందర్భంగా రాయబండి పాండురంగ చారి, నందిపేట రవీందర్ మాట్లాడుతూ మన విశ్వకర్మ ముద్దుబిడ్డల ప్రయోజనంకోసం, మన రాష్ట్రంలో ఉన్న అనేక సంఘాలుగా కొనసాగుతున్న విశ్వకర్మ సోదరులకు విశ్వకర్మ జాక్ తరపున ఇప్పటికైనా నిజాయితీగా కలసి ఆలోచిద్దాం, కలసి నడుద్దాం, కలసి మన విశ్వకర్మ జాతీయుల ప్రయోజనం కోసం పనిచేద్దాం. మనలో ఉన్న అనైఖ్యత వల్ల దశబ్దాలుగా నష్టపోయాం. రాష్ట్రంలో మన జనాభా దామాషా ప్రకారంగా మన వాటా మనం పొందుదాం, అందుకోసం విశ్వకర్మజాక్ అన్నిసంఘాలతో, చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలుపుచున్నాము. మరొక్కసారి మన సంఘాలన్నిటిని కోరుతున్నాం విడి విడిగా ఉంటే పడిపోతాం, అంతా కలిసిఉంటే నిలబడతాం అనుకున్నది సాధిస్తాం. ఇప్పటికే వృత్తులను కులాలుగా ప్రభుత్వం ప్రకటించడవల్ల ఇతర కులాల ముందు తక్కువ సంఖ్యగా కనిపిస్తున్నాము. మన కుల వృత్తులైన కమ్మరం, వడ్రంగం, కంచరం శిల్పికారం, అవుసలా (కంసాలి )ఒకే కులం క్రింద ఉన్న వృత్తులను కులాలుగా ప్రకటించినందుకు మనం మేల్కొనకపోతే నష్టపోతాం ఆలోచించండి!ఇప్పటికైనా మనం ప్రభుత్వాన్ని నిలదీసి ఒకే కులంగా ప్రకటింపజేసుకుందాం,కార్పొరేషన్ ఏర్పాటు చేయించుకుందాం,వ్యక్తిగతంగా ఆలోచించ కుండా,సమిష్టి ప్రయోజనమే ముఖ్యమని,రాష్ట్రంలో ఉన్న సంఘాలన్నీ కలసి వస్తారని ఆశిస్తున్నాము. వ్యక్తిగతంగా మనలో, జ్ఞానవంతులమైన, ఆర్థికంగా సంపన్నులమైఉండవచ్చు, అందుకు మనం గర్విద్దాం. కానీ!మన జాతి ఉమ్మడి ప్రయోజనం కోసం కలసి రాకపోతే నష్టానికి కారణం కామా!దయచేసి ఆలోచించండి!!సంఘాల నాయకులారా!మనలో మనకు ఎన్ని అభిప్రాయా బేదాలున్నా జాతి ప్రయోజనంకోసం మాత్రం ఏకంగాఉందాం, ఒకటిగా నడుద్దాం! మనజాతి కోసం గజం గజం కదిలి – భుజం భుజం కలుపుదాం!!కలసి నడుద్దాం!!!ఒకే మనస్సుతో, ఒకే ఆలోచనతో,అందరం కలసి పనిచేద్దాం.!!!!రండి మేలుకోండి మనజాతిమేలుకోసం మంచి నాయకత్వం ఇద్దాం రారండి.!మాతోపాటు పాల్గొన్న విశ్వకర్మ జేఏసీ నాయకులు మోత్కూరిమల్లాచారి మారోజు సునీల్ కుమార్, జయకరణ్ చారి, రాజ్యలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు .

## పెళ్లి వేడుకలకు హాజరైన టిడిపి జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ

**ఏపీ కురవ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప , టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్ గౌడ్**

**హోళగుంద ఉదయం న్యూస్**

మండల పరిధిలో శనివారంగజ్జహల్లి గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు భోజప్ప కుమార్తె వివాహ వేడుకలు నిర్వహించబడ్డాయిగ్రామంలో నెలకొనగా, టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.
ఈ శుభకార్యానికి ముఖ్య అతిథులుగా టిడిపి జిల్లా అధ్యక్షులు గుడిసె కృష్ణమ్మ , ఏపీ కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప , టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్ గౌడ్ హాజరై నూతన దంపతులకు అక్షంతలు వేసి ఆశీర్వదించారు
అదేవిధంగా టిడిపి సీనియర్ నాయకులు యారిస్వామి , దీడి మలయ్యా , టిడిపి మండల తెలుగు యువత అధ్యక్షుడు బకాడి వీరేశ్ టిడిపి మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు ముల్లా మోయిన్, సూరన వేడుకలకు .వధూవరులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఆనందంగా జీవించాలని నాయకులు ఆకాంక్షించారు
ఈ సందర్భంగా వధూవరుల కుటుంబ సభ్యులు టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ మరియు ఏపీ కురవ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్ గౌడ్ శాలువాతో సత్కరించి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## శ్రీ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు.

**హొళగుంద, ఉదయం న్యూస్:**

మండల కేంద్రంలో స్థానిక 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న శ్రీ అగ్రహారం ఆంజనేయ స్వామి,కోట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు.ముందుగా ఉదయం నుంచి స్వామివారికి జలభిషేకం,పంచామృత అభిషేకం,బిల్వార్చన,ఆకుపూజ ,దేవునికి పెద్ద ఎత్తున పూల మాలతో అలంకరించారు.అలాగే భక్తులు అనుకున్న మొక్కుబడులు తీర్చుకున్నారు.దేవాలయనీకి వచ్చిన భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## నిరూపిస్తే రాజకీయాల నుండి తప్పుకుంటా.. కొంతమంది టిడిపి నేతలకు బిజెపి నాయకుడి బహిరంగ సవాల్!

**ఆధారాలతో నిరూపిస్తే రాజకీయ లకు దూరం**

**బెదిరించినట్లు నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధం:**

**'దేశాయి నెట్వర్క్' అధినేత ఆగ్రహం**

**నీతిగా, నిజాయితీగా సేవ చేస్తున్నా**

**బురదజల్లుతున్నారు**

**నందవరం(ఉదయం న్యూస్)**

గత రెండు రోజుల క్రితం టిడిపి సోషల్ మీడియాలో కొంతమంది అవినీతి కి పాల్పడన్నారని పోస్టులు పెట్టారని వాటిని ఆధారాలతో నిరూపిస్తే రాజకీయాలకు దూరంగా ఉంటానని గురురాజ్ దేశాయి తెలిపారు శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నా వ్యక్తిగత విషయాలపై మాట్లాడడానికి మీరు ఎవరని నేను 30 సంవత్సరాలుగా కేబుల్ వ్యాపారం చేస్తున్నానని జీ న్యూస్ మస్త 2019 నుండి నాకు 18 లక్షలు ఇన్సెంటివ్ రావాలని ఇన్సెంటివ్ ఇచ్చిన తర్వాత ఇవ్వవలసిన 14లక్షలు నేను కడతానని పలుమార్లు నేను తెలుపుగా వారు కోర్టు నుండి నాకు నోటీసులు పంపించారు అంతేతప్ప నన్ను ఎవరు అరెస్టు చేయలేదని వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే మీకు మంచిదని ఈ సందర్భంగా తెలిపారు మీలాగా అవినీతి నువ్వు నాకు అక్కర్లేదని ఇసుక దందా మద్యం వ్యాపారం కానీ నేను న్యాయబద్ధంగా కేబుల్ వ్యాపారం చేసుకుంటూ ముందుకు సాగుతున్నానని సోషల్ మీడియాలో ఇలాంటి పోస్టులు ఇటువంటి వారిపై ఎస్పీ కి ఫిర్యాదు చేస్తున్నాను చేస్తానని తెలిపారు. అరసవతంగా వచ్చినటువంటి భూమిని కొంతమందికి మా తల్లిదండ్రులు అమ్మగా మోసం చేస్తున్నాడని కూడా పోస్టులు చేస్తున్నారు. నేను ఎవరు కూడా మోసం చేయలేదు మా దగ్గర రెండు ఎకరాల 98 సెంట్లు ఉంది అన్నదమ్ములు బాగంగా రెండు ఎకరాలు 26 లక్షలకు అమ్ముకున్నారు మిగతా 99 సెంట్లు నుంచి కొనుక్కున్నటువంటి లబ్ధిదారులకు ఎప్పుడు అడిగితే అప్పుడు మేము రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడానికి నేను సిద్ధంగా ఉన్నానని ఎవరిని కూడా మోసం చేయాల్సిన అవసరం మాకు లేదని అనవసరంగా భారతీయ జనతా పార్టీ మీద గాని కార్యకర్తలు నాయకులు మీద గాని అసత్యపారోపణలు చేస్తే ఊరుకునేది లేదని చేతనైతే ఆ రోజుకు సంబంధించిన సాక్ష్యాలను మీడియా ముందు పెట్టాలి. అంతేకానీ, రాజకీయ కక్షతో లేనిపోని అపనిందలు వేయడం తగదు" అని సదరు బిజెపి నాయకుడు కూటమి పాలకులకు బహిరంగ సవాల్ విసిరారు. రానున్న రోజుల్లో మీరు చేసినటువంటితాను ఎల్లప్పుడూ ప్రజల పక్షాన ఉంటూ, వారి శ్రేయస్సు కోసమే పనిచేస్తున్నానని.. ఇలాంటి చౌకబారు ఆరోపణలకు భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. నిజానిజాలు తెలుసుకోకుండా వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీయాలని చూస్తే ప్రజలే బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. ఈ సవాల్‌తో స్థానిక రాజకీయాల్లో మరోసారి తీవ్ర ఉత్కంఠ నెలకొంది.
ప్రార్థనని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా గోపాల్ ఏకగ్రీవ ఎన్నిక

**ఉదయం న్యూస్ వనపర్తి**

పెద్దమందడి మండలం దొడగుంటపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా జంగం గోపాల్ ం/శీ చెన్నప్ప, ఉపాధ్యక్షుడిగా బూసని శ్రీకాంత్ ం/శీ ఆంజనేయులు , కార్యదర్శిగా ఎ కృష్ణయ్య ూ/ూ బాలయ్య, కోశాధికారిగా నందమోని వెంకటయ్య ం/శీ కరెన్నలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారుజిల్లా సహకార సంఘం ఎన్నికల అధికారి కవిత ఆధ్వర్యంలో శుక్రవారం దొడగుంటపల్లి గ్రామంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘ భవనంలో ఎన్నికలు నిర్వహించారుఅనంత ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షుడికి నియామక పత్రాన్ని అందజేశారుకార్యక్రమంలో సహకార సంఘం సభ్యులు నాగన్న, నందమోని తిరుపతయ్య, జంగం పెద్ద నాగరాజు, జంగం చిన్న గోపాల్, ఆంజనేయులు, బి ఆంజనేయులు, దండు చిన్న రాములు, దండు చెన్నారాయుడు, దండు పెద్ద కురుమన్న, టైలర్ కురుమయ్య, రాజశేఖర్, తోకల సైదులు, బి శ్రీనివాసులు, బి సైదులు, డి కృష్ణ, జంగం నాగరాజు, జేబి రాములు, సంఘం సభ్యులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు

## కర్నూలు నగరంలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణపై ప్రత్యేక చర్యలు

**నగర పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత -- ప్రజల సహకారంతోనే స్వచ్ఛాంధ్ర విజయవంతం రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా పట్టణ పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా త్వరలో 91 ఈ-ఆటోలు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**

**కర్నూలు, మే 16:**

కర్నూలు నగరంలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం, ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణపై ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా తెలిపారు. శనివారం "స్వర్ణాంధ్ర -- స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా వెంకటరమణ కాలనీలోని వీనస్ కాలనీ రైతు బజార్‌లో "ప్లాస్టిక్ ఫ్రీ స్టేట్" అనే థీమ్‌తో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి, జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి పాల్గొని అధికారులు, సిబ్బందితో కలిసి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేసిన జ్యూట్ బ్యాగులను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రజల సహకారం అత్యంత కీలకమన్నారు. కర్నూలు నగరంలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఈ విధానం అమల్లోకి వస్తే ఇంటి చెత్తను కాల్వల్లో వేయడం తగ్గి, డ్రైన్లు బ్లాక్ అయ్యే సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. గత ఏడాది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారితో కలిసి జపాన్ రోడ్ షోకు వెళ్లిన సందర్భాన్ని గుర్తుచేస్తూ, అక్కడి మేయర్ మరియు కార్పొరేషన్‌తో అవగాహన ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. జపాన్‌లో ప్రజలు పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తారని, అక్కడి రోడ్లు కూడా ఇళ్లంత శుభ్రంగా ఉంటాయని అన్నారు. ఆ స్థాయికి చేరుకోకపోయినా, ఆ విధంగా మన రాష్ట్రంలో అమలు చేస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని చెప్పారు. కర్నూలు నగర పరిశుభ్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. నగరంలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని, వాటి నియంత్రణకు తక్షణ చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడో శనివారం ఎంతో ప్రతిష్టాత్మకంగా "స్వర్ణాంధ్ర -- స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. ప్రజలు తప్పనిసరిగా పొడి చెత్త, తడి చెత్తలను వేరు చేసి ఇవ్వాలని, శానిటరీ వ్యర్థాలు మరియు ప్రమాదకర వ్యర్థాలను ప్రత్యేకంగా పారిశుధ్య సిబ్బందికి అందించాలని సూచించారు. గార్గేయపురం సమీపంలో ఎం.ఆర్.ఎఫ్ (మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ) కేంద్రాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. అలాగే ఐ.ఎస్.డబ్ల్యూ.ఎమ్ (ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్) ప్లాంట్ త్వరలో అందుబాటులోకి వస్తుందని చెప్పారు. వెట్ వేస్ట్, డ్రై వేస్ట్ రెండింటినీ ప్రాసెస్ చేసే ఈ ప్లాంట్ ద్వారా "వేస్ట్ టు వెల్త్" లక్ష్యాన్ని సాధించవచ్చన్నారు. 15 మెగావాట్ల సామర్థ్యంతో వేస్ట్ నుంచి ఎనర్జీ ఉత్పత్తి చేసే ప్లాంట్ కూడా త్వరలో ప్రారంభం కానుందని వెల్లడించారు.

## జీజీహెచ్‌లో దారుణం.. ఒక్క బెడ్‌పై ఆరుగురు రోగులు!

గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవ పరిస్థితి నానాటికీ దిగజారుతోంది. ఆసుపత్రి అభివృద్ధిపై ప్రజాప్రతినిధులు గొప్పలు చెబుతున్నా, క్షేత్రస్థాయిలో వాస్తవాలు లేవు. ఆసుపత్రిలో సరిపడా బెడ్లు లేకపోవడంతో ఒకే బెడ్‌పై ఆరుగురు రోగులు కూర్చోవాల్సి వస్తోంది. మరికొందరు వీల్ కుర్చీలపైనే చికిత్స పొందుతున్నారు. ఈ దుస్థితి అధికారులు, నేతల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది.

## కర్నూల్ లో ఘనంగా శనీశ్వర స్వామి జయంతి

ఓం శ్రీ శనేశ్వరాయ నమః
ఈరోజు శనివారము,శనేశ్వర జయంతి మరియు అమావాస్య మూడు పర్వదిన కార్యక్రమం పురస్కరించుకొని పవిత్ర తుంగభద్ర నది తీరాన గీతా ప్రచార ధామం ప్రక్కన వెలసిన శ్రీ శనీశ్వర స్వామి దేవాలయంలో ఉదయం నుండి వేలాది మంది భక్తుల సమక్షంలో స్వామివారి అభిషేక కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి కర్నూల్ నగరంలో ఉన్న పెద్ద పెద్ద వ్యాపారస్తులు అధికారులు రాజకీయ నాయకులు పెద్ద సంఖ్యలో వచ్చి స్వామివారికి తమ స్వహస్తాలతో తైలాభిషేకం చేసి అనంతం తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమానికి దేవస్థానం అధ్యక్షులు ణ.ఎ.రమణ గారు ఇల్లూరు రమణ గారు సింహాద్రి రమేష్ గారు దేవస్థాన ప్రధాన అర్చకులు శ్రీ రంగస్వామి గారు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అయినారని ఈ పత్రికా ప్రకటన ద్వారా మహాబలేష్ సజ్జనార్ గారు తెలపడమైనది

## జనగణన సర్వే కొరకు ప్రజలు ఇంటి దగ్గర అందుబాటులో ఉండాలి... తహసిల్దార్ రవి

**తుగ్గలి:ఉదయం న్యూస్:**

తుగ్గలి మండల వ్యాప్తంగా జరుగుచున్న జనగణన సర్వేకు ప్రజలందరూ ఇంటిదగ్గర అందుబాటులో ఉండి అధికారులకు సహకరించాలని తుగ్గలి తహసిల్దార్ రవి తెలియజేశారు. శనివారం రోజున విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలలో అందుబాటులో లేక వలసలకు వెళ్లిన ప్రజలందరూ స్వగ్రామాలకు చేరుకొని జనగణన సర్వే ను పూర్తి చేసుకోవాలని ఆయన గ్రామ ప్రజలకు తెలియజేశారు.మండల పరిధిలోని గల గ్రామ రెవెన్యూ అధికారులు అందరూ జనగణన సర్వే కొరకు గ్రామ ప్రజలు అందరూ గ్రామాలకు చేరుకోవాలని దండోరా వేయించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.మండల పరిధిలోని గల ప్రజలందరూ జనగణన సర్వే కొరకు అధికారులకు సహకరించాలని తహసిల్దార్ రవి తెలియజేశారు.

## భక్తిశ్రద్ధలతో అమావాస్య పూజలు.

**హోళగుంద, ఉదయం న్యూస్:**

మండల పరిధిలో దేవరగట్టు కొండ గుహలో వెలసిన శ్రీ మాళ సహిత మల్లేశ్వరస్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు.అలాగే మండల కేంద్రంలో వెలసిన శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం అమావాస్య సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు .ఉదయం నుంచి స్వామివారికి జలాభిషేకం,పంచామృత అభిషేకం ,బిల్వార్చన ,ఆకుపూజ,దేవునికి పెద్ద ఎత్తున పూలమాలలతో అలంకరించారు. అదేవిధంగా దేవాలయాల్లో భక్తులు తమ మొక్కుబడులు తీర్చుకున్నారు.మరియు ఎల్లార్తి హాజరత్ శేక్షవలి షాషావలి తాత,సద్గురు సాయిబన్న తాత దర్గలో భక్తులు ప్రత్యేక ఫాతేహల్ నిర్వహించారు.సమ్మతగేరి గ్రామంలో శ్రీ ఆదిపరాశక్తి మరెమ్మ దేవి ఆలయం భక్తులతో కిటకిటలాడాయి.దేవాలయనీకి వచ్చిన భక్తులకు ఆయా దేవాలయాల్లో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# ఫేస్‌ప్యాక్ వేసుకునేప్పుడు.. ఈ తప్పులు చేయకూడదు..!

అందంగా, ఆకర్షణీయంగా కనిపించాలని.. ప్రతి ఒక్క అమ్మాయి, మహిళ కోరుకుంటుంది. వారి సౌందర్యాన్ని రెట్టింపు చేసుకోవడానికి, వారి అందాన్ని కాపాడుకోవడానికి ఏవేవో స్కిన్‌కేర్ రొటీన్స్ ఫాలో అవుతుంటారు. ఎక్కువమంది ఫాలో అయ్యే.. బ్యూటీకేర్ రొటీన్ ఫేస్ మాస్క్‌లు. వారి అందానికి మెరుగులు పెట్టడానికి.. ఇంట్లో దొరికే సహజమైన వస్తువులతోనే.. ఫేస్‌మాస్క్‌లు వేసేస్తూ ఉంటారు. అయితే, ఫేస్‌మాస్క్ అప్లై చేసేప్పుడు చేసే కొన్ని పొరపాట్ల కారణంగా దుష్ప్రభావాలు ఎదురయ్యే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. ఫేస్‌మాస్క్ అప్లై చేసేప్పుడు చేయకూడని 5 పొరపాట్లు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.

ప్యాచ్ టెస్ట్ చేయట్లేదా.. కొత్తరకం ఫేస్‌మాస్క్ అప్లై చేసేముందు.. ప్యాచ్ టెస్ట్ కచ్చితంగా చేసుకోవాలని నిపుణులు అంటున్నారు. ఒకరికి బాగా పనిచేసే.. ఫేస్ ప్యాక్ మరొకరికి పడకపోవచ్చు. దానిలో పదార్థాలు అలెర్జీ, చికాకు కలిగించవచ్చు. మీరు ఫేస్‌ప్యాక్ అప్లై చేసేముందు.. ఏదైనా చిన్న ప్రాంతంలో ప్యాచ్ టెస్ట్ చేయండం మర్చిపోకండి.

రాగులతో ఇలా మాస్క్ వేసుకుంటే.. మొటిమలు మాయం అవుతాయ్, పిగ్మెంటేషన్ కూడా దూరం అవుతుంది..! తరచూ ఫేస్ ప్యాక్ వేస్తున్నారా.. కొంతమంది అందంగా కనిపించాలని తరచూ ఫేస్ ప్యాక్స్ వేస్తుంటారు. అయితే వీటిని తరచుగా అప్లై చేస్తే.. ఓవర్ ఎక్స్‌ఫోలియేషన్ అవుతుంది. దీనికారణంగా చర్మం పొడిబారుతుంది, కొన్నిసార్లు చికాకు కూడా కలిగిస్తుంది. . ఓవర్-ఎక్స్‌ఫోలియేషన్ చర్మాన్ని సున్నితంగా మారుస్తుంది. అతి ఏదైనా హాని చేస్తుందని గుర్తుంచుకోండి.

ముఖాన్ని శుభ్రం చేసుకోవట్లేదా.. ముఖాన్ని శుభ్రం చేసుకోవట్లేదా.. కొంతమంది ముఖం శుభ్రం చేసుకోకముందే.. ఫేస్‌ప్యాక్ అప్లై చేస్తుంటారు. మీ ముఖాన్ని సరిగ్గా శుభ్రం చేసుకోకుండా.. ప్యాక్ అప్లై చేస్తే.. ఉత్పత్తి సమర్థవంతంగా చర్మంలోని వెళ్లదు. దీనివల్ల ప్యాక్ ఎఫెక్టివ్‌గా పనిచేయదు. ఏదైనా ఫేస్ ప్యాక్ వేసుకునే ముందు మీ ముఖాన్ని శుభ్రం చేసుకోవడం మర్చిపోవద్దు. ప్యాక్‌వేసి ఎక్కువసేపు ఉంచుకోవద్దు.. కొందరు ఫేస్‌ప్యాక్ అప్లై చేసి.. ఎక్కువసేపు ఆరనిస్తారు. ఇలా చేస్తే.. చర్మానికి చికాకు కలిగిస్తుంది. అంతేకాదు, చర్మంలోని సహజ నూనెలు కోల్పోతాయి. మీరు ప్యాక్ ఆరిన వెంటనే శుభ్రం చేయడం చాలా ముఖ్యం.

# ఈ ఆసనాలు చేస్తే సైనస్ తగ్గుతుందట..

సైనస్ ఉంటే ముక్కు మూసుకుపోయి శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా ఉంటుంది. ఇది చలికాలంలో మరింత ఎక్కువ అవుతుంది. అలాంటి సమస్యకి చెక్ పెట్టాలంటే ఈ ఆసనాలు హెల్ప్ చేస్తాయి. అవేంటో తెలుసుకోండి. మన శ్వాసకోశ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటేనే మనం హెల్దీగా ఉండగలం. కానీ, కొన్ని సమస్యల కారణంగా శ్వాస సమస్యలు వస్తాయి. అందులో సైనస్ కూడా ఒకటి. దీని వల్ల ముక్కు రంధ్రాలు మూసుకుపోతాయి. దీనిని అస్సలు తేలిగ్గా తీసుకోలేం. కానీ కొన్ని యోగాసనాలతో సైనస్ సమస్యని పరిష్కరించుకోవచ్చు. సేతు బంధాసనం.. ఇది బ్రిడ్జ్ పోజ్ అని చెప్పొచ్చు. దీనిని చేయడం వల్ల బ్యాక్, కాళ్ళను బలంగా చేస్తుంది. మీ గొంతు, ఛాతీని క్లియర్ చేస్తుంది. మూసుకుపోయిన ముక్కు నుండి ఉపశమనం పొందేలా చేస్తుంది. ప్రాణాయామం.. ఇందులో ముఖ్యంగా అనులోమ, విలోమ, కపాలభాతి వంటి ప్రాణాయామ పద్ధతులు నాసికా రంధ్రాలను క్లియర్ చేస్తాయి. వీటిని చేయడం వల్ల శ్వాస ప్రక్రియలు నియంత్రిస్తాయి. ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచుతుంది. దీంతో ఆక్సిజన్ సరఫరా పెరిగి సమస్యకి పరిష్కారం లభిస్తుంది. భుజంగాసన.. ఇది మీ ఛాతీని ఎక్స్‌పాండ్ చేసి సైనస్ సమస్యల నుండి రిలాక్స్ చేసే నాగు పాము భంగిమ. దీనిని చేయడం వల్ల ఛాతీ ఎక్స్‌పాండ్ అయి వెన్నెముకని బలంగా చేసి వెన్నునొప్పిని కూడా తగ్గిస్తుంది. ఛాతీలో ఇబ్బంది తగ్గడంతో సైనస్ కూడాతగ్గుతుంది. పర్వతాసన.. ముక్కు రంధ్రాలను క్లియర్ చేసి మంట నుండి రిలాక్స్ చేసేలా చేస్తుంది. దీనిని చేయడం వల్ల భుజాలు, చేతులని చాచి చేయొచ్చు. దీని వల్ల సైనస్ వంటి సమస్యలు దూరమవుతాయి.

# తిన్న తర్వాత సోడా కూల్‌డ్రింక్స్ తాగుతున్నారా..

చాలా మందికి బిర్యానీ తింటూ కూల్ డ్రింక్స్ తాగడం అలవాటు. దీని వల్ల కడుపులో హాయిగా ఉందనుకుంటారు. కానీ, కొన్ని సమస్యలున్నాయి. అవేంటో తెలుసుకోండి. తిన్న తర్వాత సోడా, కూల్‌డ్రింక్స్ తాగుతున్నారా.. జాగ్రత్త.. ఏదైనా హెవీగా భోజనం చేసినప్పుడు చాలా మంది సోడా, కూల్ డ్రింక్స్ తాగడం చేస్తుంటారు. లేదా నిమ్మకాయ సోడాలో ఉప్పు కలిపి తాగుతారు. దీని వల్ల కడుపులో కాస్తా రిలాక్స్‌గా ఉన్నట్లుగా త్రేన్పులు వస్తాయి. అప్పటికప్పుడు రిలాక్స్‌గా ఫీల్ అవుతారు. కానీ, తర్వాత కొన్ని సమస్యలొస్తాయని చెబుతున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకోండి.

సోడా తాగితే.. భోజనం చేశాక సోడా తాగితే ఎక్కువగా తినాలనే కోరికలు తగ్గుతాయి. వెంటనే కడుపులో పేరుకుపోయిన గ్యాస్ పోయినట్టుగా అనిపిస్తుంది. కానీ, ఇది తాత్కాలికంగా మాత్రమే. తిన్నాక సోడా తాగితే గ్యాస్ పెరుగుతుంది. దీంతో పాటు చాలా సమస్యలొస్తాయి.

గ్యాస్ పెరిగితే.. కడుపులో గ్యాస్ పెరిగితే పొట్ట నొప్పి వస్తుంది. ఊపిరి పీల్చుకోవడం కూడా కష్టంగా అనిపిస్తుంది. దీంతో కూర్చోలేరు, నించోలేరు ఇబ్బందిగా ఉంటుంది. అదే విధంగా కొంతమందికి గుండెల్లో మంట, మలబద్ధకం, త్రేన్పులు, వెన్నునొప్పి వీటితో పాటు ఛాతీ నొప్పి కూడా వచ్చే అవకాశం ఉంది.

జ్యూసెస్.. ఇక కొంతమంది, అదే విధంగా తిన్న తర్వాత జ్యూస్ కూడా తాగుతారు. ఇలా తాగడం కూడా అస్సలు మంచిది కాదు. దీని వల్ల జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. దీంతో బరువు కూడా పెరుగుతారు. అందుకే, వీటిని తాగకపోవడమే మంచిది. ఏం తాగాలి.. తిన్న తర్వాత వేడినీరు తాగడం మంచిది. భోజనం మధ్యలో నీరు తాగొద్దు. తిన్న తర్వాత కాసేపటికి గోరువెచ్చని నీరు, జీలకర్ర నీరు తాగడం మంచిది. మీకు ఏం తాగడం ఇష్టం లేకపోతే కాసేపటి తర్వాత గోరువెచ్చని నీరు తాగండి. దీంతో తిన్న ఆహారం చక్కగా జీర్ణమవుతుంది. వీలైతే హెర్బల్ టీలు కూడా తాగొచ్చు.

# గుండెకు చాలా మంచిది

ఫైబర్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. బరువును కంట్రోల్‌లో ఉంచడంలో, జీర్ణక్రియ సక్రమంగా పనిచేయడానికి ఫైబర్ కీలక పాత్ర పోషిస్తుంది. రోజూవారీ ప్రతిపాదించిన ఫైబర్ తీసుకోవడం వల్ల దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది, ఫైబర్స్ గట్ మైక్రోబయోటాను మీడియేట్ చేస్తుంది, జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇందులో రకరకాలు ఉండొచ్చు గానీ ప్రధానమైనవి నీటిలో కరిగేది, నీటిలో కరగనిది. నీటిలో కరిగే పీచు మృదువుగా ఉంటుంది. నీటిని పీల్చుకోవటం ద్వారా ఇది మల పదార్థం ఏర్పడేలా, విసర్జన సాఫీగా సాగేలా చేస్తుంది. ఇది కూరగాయలు, విత్తనాలు, దంపుడు బియ్యం, బార్లీ, ఓట్స్ వంటి వాటితో లభిస్తుంది. నీటిలో కరగని ఫైబర్ కాస్త గట్టిగా ఉంటుంది. లివర్ నుంచి పేగుల్లోకి వచ్చే కొలెస్ట్రాల్‌ను ఇది పట్టేసుకుంటుంది. ఇది విత్తనాలు, పండ్లు, పప్పుధాన్యాలతో లభిస్తుంది. ఫైబర్ రిచ్ ఫుడ్స్ మన డైట్‌లో తీసుకుంటే.. ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చో నిపుణులు చెబుతున్నారు. బరువు తగ్గుతారు.. ఫైబర్స్ మన శరీరంలోని గట్ బాక్టీరియాను ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడతాయి. ఫైబర్ రిచ్ డైట్ మన కడుపును ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది. త్వరగా ఆకలి వేయకుండా నియంత్రిస్తుంది.. తద్వారా అతిగా తినకుండా కంట్రోల్‌లో ఉంటాం. ఫైబర్ శరీరంలోని కొవ్వు త్వరగా కరగడానికి సహాయపడుతుంది, బెల్లీ ఫ్యాట్ తగ్గుతుంది. బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచుతుంది.. ఫైబర్ రిచ్ డైట్ బ్లడ్ షుగర్ లెవల్స్‌ను కంట్రోల్‌లో ఉంచుతుంది, ఎందుకంటే మానవ శరీరం ఫైబర్‌ను గ్రహించుకోలేదు, విచ్ఛిన్న చేయలేదు. ఇది కార్బోహైడ్రేట్ల కారణంగా.. రక్తంలో పెరిగే చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుతుంది. ఆహారం త్వరగా జీర్ణం కాకుండా చూస్తూ రక్తంలోకి గ్లూకోజు నెమ్మదిగా వెళ్లేలా చేస్తుంది. వైద్యులు సాధారణంగా 18 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్నవారు ప్రతిరోజూ 22-35 గ్రాముల ఫైబర్ తీసుకోవాలని సిఫార్సు చేస్తారు.

గుండెకు మంచిది..

ఫైబర్ రిచ్ డైట్ గుండె పనితీరును మెరుగుపరుస్తుంది. నీటిలో కరగని ఫైబర్ . లివర్ నుంచి పేగుల్లోకి వచ్చే కొలెస్ట్రాల్‌ను ఇది పట్టేసుకుంటుంది. దీంతో రక్తంలో కొలెస్ట్రాల్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంటాయి. కరగని ఫైబర్ ఎక్కువగా.. విత్తనాలు, పండ్లు, పప్పుధాన్యాలతో లభిస్తుంది. ఫైబర్ రిచ్ ఫుడ్స్ హైపర్‌టెన్షన్‌ను, శరీరంలోని ఇన్ఫ్లమేషన్‌ను కూడా కంట్రోల్‌లో ఉంచుతుంది.

క్యాన్సర్ రిస్క్ తగ్గిస్తుంది.. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, చిక్కుళ్లలో లభించే ఫైబర్ కొన్ని రకాల క్యాన్సర్‌ల ప్రమాదాన్ని తగ్గిస్తాయని నిపుణులు అంటున్నారు. నీటిలో కరిగే పీచు మృదువుగా ఉంటుంది. నీటిని పీల్చుకోవటం ద్వారా ఇది మల పదార్థం ఏర్పడేలా, విసర్జన సాఫీగా సాగేలా చేస్తుంది. రెగ్యులర్ ప్రేగు కదలికలు సంభావ్య హానికరమైన పదార్థాలు పెద్దప్రేగు లైనింగ్‌తో సంబంధంలో ఉండే సమయాన్ని తగ్గిస్తాయి, ఇది కొలొరెక్టల్ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఎంత తీసుకోవాలి.. ఫైబర్ అవసరం జీర్ణ వ్యవస్థ పరిమాణాన్ని బట్టి ఆధారపడి ఉంటుంది. పెద్దగా ఉంటే ఎక్కువ ఫైబర్ కావాలి. ఉదాహరణకు- 50 కిలోల బరువు ఉన్నవారికి రోజుకు 20-25 గ్రాములు అవసరం. అదే 75 కిలోల బరువుంటే సుమారు 30-35 గ్రాములు కావాలి.

# వదులైన బట్టలు వేసుకుంటే..

ఒకప్పుడు బట్టలు టైట్‌గా ఉంటే ఫ్యాషన్. కానీ, ఎప్పటికప్పుడు ట్రెండ్స్ మారుతుంటాయి. కాబట్టి, ప్రజెంట్ కాస్తా లూజ్‌గా ఉండే డ్రెస్సెస్‌ని కూడా ట్రై చేస్తున్నారు. వదులైన బట్టలు వేసుకుంటే స్టైల్‌తో పాటు ఈ లాభాలు కూడా.. నిజానికి లూజ్‌గా ఉండే బట్టలు అంటే అంతగా ఇష్టపడరు. దీని వల్ల తమ లుక్స్ అతగా బాగోవని అనుకునేవారు. కానీ, ఇప్పుడు చాలా మంది కంఫర్ట్‌నెస్‌ని కోరుకుంటారు. సెలబ్రిటీలు సైతం వదులుగా ఉండే బట్టల్ని స్టైల్ చేసి పోజులివ్వడంతో చాలా మంది లూజ్‌గా ఉండే బట్టల్ని వేసుకుంటున్నారు. మీరు ఇందుకోసం మళ్ళీ షాపింగ్ చేయాల్సిన అవసరం లేదు. మీ ఇంట్లో వారి బట్టల్ని స్టైల్ చేయొచ్చు. అందుకోసం ఏ టిప్స్ పాటించాలో చూద్దాం. లూజ్ ప్యాంట్స్.. లూజ్ ప్యాంట్స్‌ని కాస్తా టైట్‌గా ఉండే టాప్స్, ఫన్నీ షర్ట్స్, క్రాప్ టాప్‌తో మ్యాచ్ చెయొచ్చు. అదే విధంగా.. లూజ్‌గా ఉన్న ప్యాంట్స్ వేసుకున్నప్పుడు వాటిపైకి షూస్ వేసుకుంటే మంచి లుక్ వస్తుంది. కుర్తీ.. మీరు లూజ్‌గా ఉండే కుర్తీలు కూడా వేసుకోవచ్చు. ఈ కుర్తీని స్టైల్ చేసే ముందు మీకు సెట్ అవుతుందో లేదో తెలుసుకోండి. అదే విధంగా, కొన్ని మెటీరియల్స్ కుర్తీలు, కాటన్ కుర్తీలు అందరికీ సెట్ కాకపోవచ్చు. కాబట్టి, కుర్తీని సెలక్ట్ చేసేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవచ్చు.

బీచ్ లుక్.. లూజ్‌గా ఉన్న డ్రెస్సెస్ మంచి బీచ్ లుక్‌ని కూడా ఇస్తాయి. ఇందుకోసం లూజ్ మ్యాక్సీ డ్రెస్ వేసుకోవచ్చు. పార్టీ లుక్ ఇవ్వడానికి బెల్ట్, బూట్స్‌తో దీనిని పేర్ అప్ చేయొచ్చు. అదే విధంగా, షార్ట్ ప్యాంట్, లూజ్ టీ షర్ట్స్, మినీ టిప్స్, షర్ట్స్ స్టైల్ చేయొచ్చు.

లూజ్ టీ షర్ట్.. లూజ్ టీ షర్ట్ ఎంత కంఫర్ట్‌గా ఉంటుందో అంతే ఫ్యాషన్‌గా కూడా కనిపిస్తుంది. వదులుగా ఉండే టీ షర్ట్స్ క్యాజువల్ లుక్‌ని ఇస్తుంది. వీటికి మ్యాచింగ్‌గా మీరు చక్కని షార్ట్స్ వేసుకోవచ్చు. బ్యాగీ ప్యాంట్స్‌కి కూడా బానే ఉంటాయి. కార్గో ప్యాంట్స్ కూడా చక్కని ఎలివేషన్‌ని ఇస్తాయి.

లూజ్ షర్ట్.. మీరు లూజ్‌గా ఉండే బట్టలు వేసుకోవాలంటే ముందుగా మీకు లూజ్ షర్ట్ ఉండాలి. అయితే, వాటిని మీరు వేసుకునేందుకు లోపలై సరైన ఇన్నర్స్ వేసుకోవాలి. అది మీ బాడీని మొత్తం కవర్ చేయాలి. తర్వాత ఈ షర్ట్‌ని స్కిన్నీ ఫిట్ జీన్స్, స్కర్ట్స్, ప్యాంట్స్‌తో పేర్ అప్ చేయొచ్చు. వీటిని ఎలివేట్ చేయాలంటే మంచి బెల్ట్, బూట్స్ వేసుకోండి. మీరు లూజ్‌గా ఉండే బట్టలు వేసుకున్నప్పుడు కొన్ని విషయాలను గుర్తుపెట్టుకోవాలి. మంచి కలర్ కాంబినేషన్స్ ఫాలో అవ్వాలి. ఎంచుకున్న డ్రెస్సెస్‌కి సరిపోయే షూ, యాక్సెసరీస్ తీసుకోవాలి. మేకప్ కూడా డీసెంట్‌గా ఉండాలి.

లూజ్ బట్టలతో లాభాలు.. టైట్‌గా ఉండే డ్రెస్సెస్ కంటే లూజ్‌గా ఉండే బట్టలు వేస్తే చర్మ సమస్యలు రావు. చర్మానికి వెంటిలేషన్ అందుతుంది. చెమట ఎక్కువగా రాదు. దీంతో చెమట వాసన రాదు. ఇబ్బంది కూడా ఉండదు.

# పెళ్ళికి ముందు ఈ పనులు చేయాల్సిందే..

పెళ్ళి అనేది ప్రతి ఒక్కరి జీవితంలో చాలా ముఖ్యం. ఈ ఘట్టం ముందు కొన్ని పనులు చేయడం చాలా ముఖ్యం. అవేంటో తెలుసుకోండి.

ప్రతి జీవితంలోనూ ఒకరు తోడుగా ఉండడం చాలా ముఖ్యం. అప్పుడే జీవితం ఆనందంమయమవుతుంది. అందుకే ఓ వయసు వచ్చాక తల్లీదండ్రులు పిల్లలకి పెళ్ళిళ్ళు చేసేస్తారు. అయితే, పెళ్ళి చేసే ముందు కొన్ని పనులు తప్పకుండా చేయడం మంచిది. అలాంటి పనులతో జీవితాన్ని హ్యాపీగా ఆస్వాదించొచ్చు. అవేంటో తెలుసుకోండి.

సెల్ఫ్ లవ్.. మిమ్మల్ని మీరు ఎంత లవ్ చేసుకుంటారో మీ చుట్టూ ఉన్నవారు కూడా మిమ్మల్ని అంత లవ్ చేస్తారు. కాబట్టి, ఎక్కువగా మిమ్మల్ని మీరు ప్రేమించుకునేలా చూడండి. అడ్వెంచర్స్.. లైఫ్‌లో ప్రతి ఒక్క విషయాన్ని ఆస్వాదించాలి. అందుకోసం మీరు మీ కంఫర్ట్ జోన్‌లోనే వీలైనన్నీ అడ్వెంచర్స్ చేయడం చాలా ముఖ్యం. అందుకే అడ్వెంచర్స్ చేసేయండి. డబ్బు.. అదే విధంగా మ్యారేజ్‌కి ముందు మీకంటూ కొద్దిగా మనీ సేవ్ చేసుకోవడం చాలా ముఖ్యం. సెల్ఫ్ ఇండిపెండెంట్‌గా ఉండేందుకు జాబ్, బిజినెస్ చేయడం చాలా ముఖ్యం. దీని వల్ల మీకంటూ కాస్తా డబ్బు ఉంటుంది.

సామాజిక సేవ.. వీలైనంత వరకూ కొద్దిగానైనా సాజిక సేవకి టైమ్ కేటాయించండి. దీని కోసం మీరు వాలంటీర్‌గా కూడా పనిచేయొచ్చు. అది ఏ రూపంగా అయినా సరే సామాజిక సేవ చేయడం ముఖ్యమని గుర్తుపెట్టుకోండి. టైమ్ స్పెండ్.. అదే విధంగా, స్నేహితులు, బంధువులతో వీలైనంతత వరకూ ఎక్కువ సమయాన్ని గడపండి. వీలైతే మ్యారేజ్ అయ్యాక కూడా ఈ రిలేషన్‌ని కంటిన్యూ చేయండి. దీని వల్ల మీ రిలేషన్ గ్యాప్ రాకుండా ఉంటుంది. ఇష్టపడే పనులు.. అదే విధంగా, మీకు ఇష్టమైన పనులు చేయండి. దీని వల్ల ప్రతి దాన్ని ఆస్వాదించిన వారవుతారు. అదే విధంగా ఏదైనా నేర్చుకోవడానికి ట్రై చేయండి. చాలా కళలు ఉన్నాయి. కొత్త విషయాలు నేర్చుకోండి. ఇవి జీవితంలో ఏదైనా టైమ్‌లో హెల్ప్ అవుతాయి. హెల్త్.. ఈ టైమ్‌లో మీ హెల్త్‌పై కూడా కేర్ తీసుకోండి. మానసిక, శారీరకంగా ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోండి. మంచి హెల్దీ ఫుడ్ తీసుకోండి. రెగ్యులర్‌గా వర్కౌట్ చేయండి. హ్యాపీగా నిద్రపోండి. సింగిల్ జర్నీ.. జీవితంలో ఒంటరిగా ప్రయాణించడం అనేది ప్రతి ఒక్కరూ కూడా ఎక్స్‌పీరియెన్స్ చేయాలి. దీని వల్ల ఎలాంటి పరిస్థితినైనా ఒంటరిగా ఎదుర్కొనే శక్తి మీకు అందిస్తాయి. అందుకే కచ్చితంగా ఒంటరిగా ప్రయాణాలు చేసి చూడండి. అదే చాలా వరకూ హ్యాపీనెస్ ఇస్తుంది.

# సీఎంని కలిసిన విజయ్

**టా**లీవుడ్ ప్రేమ జంట విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న పెళ్లిపీటలు ఎక్కబోతున్న సంగతి తెలిసిందే. ఈ నెల 26న రాజస్థాన్ లోని ఉదయ్ పూర్ లో వీరి వివాహం అత్యంత వైభవంగా జరగబోతోంది. ఉదయ్‌పూర్‌లోని ప్యాలస్ లో ఇరువురి కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో వివాహం జరగనుంది. చాలా కాలంగా ప్రేమలో ఉన్న వీరు... చివరకు కుటుంబ పెద్దల అంగీకారంతో పెళ్లపీటలు ఎక్కబోతున్నారు. ఉదయ్‌పూర్ లో వివాహానంతరం ప్రముఖుల కోసం హైదరాబాద్‌లో రిసెప్షన్ ఏర్పాటు చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. పెళ్లికి సమయం దగ్గర పడుతుండటంతో... విజయ్ దేవరకొండ పెళ్లి పనుల్లో బిజీగా ఉన్నాడు. తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విజయ్ కలిశాడు. హైదరాబాద్ లోని రేవంత్ నివాసానికి వెళ్లి స్వయంగా పెళ్లి పత్రికను అందించాడు. తన పెళ్లికి రావాలని ఆహ్వానించాడు. ఈ సందర్భంగా విజయ్ దేవరకొండకు ముఖ్యమంత్రి ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు.



# పోస్ట్ వైరల్

**చి**న్న సినిమాలను సపోర్ట్ చేయడానికి రెబల్ స్టార్ ప్రభాస్ ఎప్పుడూ ముందే ఉంటారు. టీజర్, ట్రైలర్ వంటి ప్రమోషనల్ కంటెంట్ రిలీజ్ చేయడమే కాకుండా, సినిమా గురించి సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ తనవంతు పబ్లిసిటీ చేస్తుంటారు. సినిమా నచ్చితే వెంటనే తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ, సినిమాకి మరింత బజ్ తీసుకొస్తుంటారు. ఇప్పుడు లేటెస్టుగా 'కపుల్ ఫ్రెండ్లీ' మూవీకి ప్రభాస్ ప్రశంసలు దక్కాయి. సంతోష్ శోభన్, మానస వారణాసి జంటగా నటించిన తాజా చిత్రం 'కపుల్ ఫ్రెండ్లీ'. వాలెంటైన్స్ డే స్పెషల్ గా ఫిబ్రవరి 14న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకి వచ్చింది. దీనికి యూత్ ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ లభిస్తోంది. జీవితంలో ఎలాంటి ఆశలు లేని ఓ కుర్రాడి లైఫ్ లోకి ఓ అమ్మాయి రావడం.. ఆ అమ్మాయితో ఒకే ఇంట్లో గడపాల్సి రావడం.. ఆ తర్వాత వాళ్లిద్దరి జీవితాల్లో ఎలాంటి మార్పులొచ్చాయి? వీరి ప్రయాణం చివరకు ఎలా ముగిసింది? అనే కథాంశంతో ఈ చిత్రం తెరకెక్కింది. అయితే తాజాగా ఈ సినిమా చూసిన ప్రభాస్.. ఇన్ స్టాగ్రామ్ వేదికగా ప్రశంసలు కురిపించారు.ప్రభాస్ తనకు 'వర్షం' సినిమాలా, సంతోష్ శోభన్ కు 'కపుల్ ఫ్రెండ్లీ' గుర్తుండిపోయే మూవీ అవుతుందని తన పోస్ట్ లో పేర్కొన్నారు. "ఇదొక లవ్లీ, బ్యూటిఫుల్ ఫిలిం. 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమాని నిజంగా చాలా బాగా ఎంజాయ్ చేశాను. సంతోష్ – మానస వారణాసి జోడి వండర్ ఫుల్ గా ఉంది. అశ్విన్ ఎంతో ప్రతిభావంతంగా సినిమాను తెరకెక్కించాడు. ఇలాంటి కథలను బిగ్ స్క్రీన్ పైకి తీసుకువచ్చినందుకు అజయ్, యువీ క్రియేషన్స్, మొత్తం బృందానికి అభినందనలు. నాకు 'వర్షం' సినిమా ఎలాగో, మై డియర్ సంతోష్ శోభన్‌కి 'కపుల్ ఫ్రెండ్లీ' అలా అవుతుంది" అని ప్రభాస్ తెలిపారు. ఈ పోస్ట్ సినిమాకి బూస్టప్ లా పని చేసే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఈతరం ప్రేమకథ..

**ద**ర్శకుడు డా.శైలేష్ కొలను, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నాగవంశీ కాంబోలో సరికొత్త రొమాంటిక్ కామెడీ సినిమా తెరకెక్కనుంది. రోషన్ మేకా, ప్రీతి ముకుందన్ జంటగా నటిస్తున్న ఈ చిత్రానికి 'ఏమో ఏమో ఇది' అనే అందమైన టైటిల్‌ను ఖరారు చేశారు. ప్రేమికుల దినోత్సవం కానుకగా టైటిల్‌తో పాటు గ్లింప్స్‌ను మేకర్స్ ఆవిష్కరించారు.

'ఏమో ఏమో ఇది' అనే టైటిల్ వినగానే ఉల్లాసమైన ప్రేమ భావనలు మనసులో మెదులుతున్నాయి. చిత్ర ప్రకటన సందర్భంగా విడుదల చేసిన గ్లింప్స్ తల్లీ కొడుకుల మధ్య సరదా సంభాషణతో ప్రారంభమవుతుంది. నవతరం ప్రేమ బంధాలు, ఆధునిక వివాహాలు వంటి అంశాలను వినోదాత్మకంగా చూపించారు. గ్లింప్స్‌లో కథానాయిక తన ప్లేలిస్ట్‌లోని అలనాటి క్లాసిక్ పాటను ఆస్వాదిస్తూ కనిపిస్తుంది. ఆ సన్నివేశం ద్వారా ఆమె లోతైన భావోద్వేగ అనుబంధాన్ని, ప్రేమను ఎంతో అందంగా ఆవిష్కరించారు. దర్శకుడు శైలేష్ కొలను హృద్యమైన, హాయిగా సాగే, సరదాగా నవ్వించే సరికొత్త ప్రేమ కథను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. అభరు పాత్రలో రోషన్ మేకా నేటి జెన్ జీ తరం ప్రేమను ఆవిష్కరించే పక్కింటి అబ్బాయి తరహా ఆకర్షణీయమైన పాత్రలో కనిపించనున్నారు. అపూర్వ పాత్రలో ప్రీతి ముకుందన్ కనిపించనున్నారు. గ్లింప్స్‌లోనే ఆమె ఉత్సాహభరితమైన స్క్రీన్ ప్రెజెన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 2026 ఆరంభంలో 'అనగనగా ఒక రాజు'తో ఘన విజయాన్ని అందుకున్న నిర్మాతలు సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్యలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ఈ సినిమా రూపొందుతోంది.

# కావేరి పాత్రలో

మాస్ మహారాజా రవితేజ హీరోగా శివ నిర్వాణ దర్శకత్వంలో 'ఇరుముడి' చిత్రం చేస్తున్న సంగతి తెలిసిందే. రవితేజకు ఇది 77వ సినిమా. మైత్రి మూవీ మేకర్స్ పాన్ ఇండియా స్థాయిలో నిర్మిస్తోంది. ఇటీవల రవితేజ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ రిలీజ్ చేసిన టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ కు అద్భుతమైన స్పందన లభించింది. ఆదివారం మహా శివరాత్రి శుభ సందర్భంగా హీరోయిన్ ప్రియా భవానీ శంకర్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఇందులో ఆమె కావేరి పాత్రలో కనిపించనుంది. రవితేజ రగ్గడ్ లుక్‌లో ఆమె చెంపపై ప్రేమగా ముద్దుపెడుతూ కనిపించగా, ఇద్దరి మధ్య ఉన్న పోస్టర్ ఇద్దరి మధ్య ఇంటెన్స్ ను చూపిస్తుంది. ఈ లుక్ ను బట్టి చూస్తే గ్రామీణ నేపథ్యంలో సాగే సినిమా లాగా అనిపిస్తుంది.

శివ నిర్వాణ ఇంటెన్స్, ఎమోషన్స్, కమర్షియల్ ఎలిమెంట్స్ పవర్ ఫుల్ కథని సిద్ధం చేశారు. ముఖ్యంగా తండ్రి–కూతురు అనుబంధం ఈ చిత్రానికి హైలెట్ గా ఉండబోతుంది. రవితేజ గత సినిమాలకంటే భిన్నంగ కొత్త ఎమోషనల్ షేడ్స్‌తో కూడిన పాత్రలో కనిపించబోతున్నారు. బేబీ నక్షత్ర రవితేజ కుమార్తెగా నటిస్తుండగా, సాయి కుమార్, అజయ్ ఘోష్, రమేష్ ఇందిరా, స్వాసిక కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

# భారీ విడుదల

**యం**గ్ హీరో సంగీత్ శోభన్ నటిస్తున్న కొత్త చిత్రం 'రాకాస'పై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాకు సంబంధించి తాజాగా ఓ కీలక అప్డేట్ వచ్చింది. ఈ మూవీ ఓవర్సీస్ థియేట్రికల్ హక్కులను ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ అథర్వణ భద్రకాళి పిక్చర్స్ సొంతం చేసుకుంది. అమెరికా, యూరప్, యూకే, కెనడా, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో కలిపి ఏకంగా 350కి పైగా థియేటర్లలో ఈ చిత్రాన్ని భారీ ఎత్తున విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. ఓవర్సీస్ పంపిణీలో మంచి పేరున్న ఈ సంస్థ 'రాకాస'ను గ్రాండ్‌గా రిలీజ్ చేస్తుండటంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. ఇటీవల విడుదలైన 'రాకాస' గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఇప్పటివరకు 1.8 మిలియన్లకు పైగా వ్యూస్‌తో యూట్యూబ్‌లో ట్రెండ్ అవుతోంది. ఈ గ్లింప్స్‌లోని విజువల్స్, అనుదీప్ దేవ్ అందించిన నేపథ్య సంగీతం సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేశాయి. టెక్నికల్‌గా సినిమా ఉన్నత స్థాయిలో ఉండబోతోందని గ్లింప్స్ స్పష్టం చేసింది. ఈ క్రేజ్ కారణంగానే ఓవర్సీస్‌లోనూ సినిమాకు భారీ డిమాండ్ ఏర్పడింది. ట్రేడ్ వర్గాల్లోనూ ఈ చిత్రంపై పాజిటివ్ బజ్ నెలకొంది. 'మ్యాడ్', 'మ్యాడ్ స్క్వేర్' వంటి వరుస విజయాల తర్వాత సంగీత్ శోభన్ నుంచి వస్తున్న సినిమా కావడంతో 'రాకాస'పై యూత్‌లో ప్రత్యేక ఆసక్తి ఉంది. ఈ చిత్రంలో నయన్ సారిక హీరోయిన్‌గా నటిస్తోంది. గతంలో సంగీత్ శోభన్‌తో 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ' వెబ్ సిరీస్‌ను తెరకెక్కించి విజయం అందుకున్న మానస శర్మ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ హిట్ కాంబినేషన్ రిపీట్ అవుతుండటంతో అంచనాలు మరింత పెరిగాయి. అంతేకాకుండా, వెన్నెల కిషోర్, బ్రహ్మాజీ, తనికెళ్ల భరణి, ఆశిష్ విద్యార్థి, గెటప్ శ్రీను వంటి అనుభవజ్ఞులైన నటులు కీలక పాత్రల్లో నటిస్తుండటం సినిమాకు అదనపు బలంగా మారింది.

ప్రస్తుతం సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఎడిటింగ్, సౌండ్ డిజైన్ వంటి తుది మెరుగులపై చిత్ర బృందం దృష్టి సారించింది. స్టూడియోస్ సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై నిహారిక కొణిదెల, ఉమేశ్ కుమార్ బన్సాల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రాజు ఎదురోలు సినిమాటోగ్రఫీ, అన్వర్ అలీ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి, ఏప్రిల్ 3న ప్రపంచవ్యాప్తంగా 'రాకాస' చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు.

# తీవ్ర వ్యాఖ్యలు

టాలీవుడ్‌లో అద్భుతమైన చిత్రాలను తెరకెక్కించి, ప్రేక్షకుల మదిలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న కొద్ది మంది దర్శకుల్లో కృష్ణవంశీ ఒకరు. ఆయన తెరకెక్కించిన ఎన్నో సినిమాలు ఘన విజయాలను సాధించాయి. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియెన్స్‌ని ఆయన చిత్రాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇటీవలి కాలంలో కృష్ణవంశీ జోరు తగ్గింది. మరోవైపు, ఏదైనా సినిమా విడుదల అయిన వెంటనే... రివ్యూలు వెల్లువెత్తుతున్నాయి. వాటిలో కొన్ని నెగెటివ్ రివ్యూలు కూడా ఉంటున్నాయి. ఇలాంటి రివ్యూలు ఇచ్చే వారిపై కృష్ణవంశీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సినిమా థియేటర్లోకి వచ్చిన వెంటనే సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేస్తుంటారని... ఇలాంటి వారిలో 90 శాతం మంది మూర్ఖులేనని కృష్ణవంశీ అన్నారు. టికెట్ కూడా కొనకుండా వీళ్లు ఫ్రీగా సినిమాలు చూస్తారని... వెంటనే రివ్యూలతో ప్రేక్షకులను భయపెట్టేస్తారని విమర్శించారు. వారం రోజులు ఆగితే ప్రేక్షకులు సినిమా చూస్తారని... ఈలోగానే ఆడియన్స్‌ను వీళ్లు భయపెడతారని మండిపడ్డారు. సినిమా లేకపోతే మీ బతుకే లేదు... అదే సినిమాను ఎలా నాశనం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీకు సిగ్గు అనిపించడం లేదా? అని ప్రశ్నించారు.

# రంగం సిద్ధం

పాన్ ఇండియా స్థాయిలో సంచలనం సృష్టించిన 'హనుమాన్' చిత్రం బాక్సాఫీస్ వద్ద అద్భుత విజయాన్ని నమోదు చేసి ఇండస్ట్రీని ఆశ్చర్యపరిచింది. సుమారు రూ.45 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రం కేవలం పది రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.200 కోట్లకు వసూళ్లు సాధించి భారీ విజయాన్ని అందుకుంది. లాంగ్ రన్‌లో కలెక్షన్లు రూ.300 కోట్లు దాటిపోయి పాన్ ఇండియా రేంజులో బ్లాక్‌బస్టర్ ఫలితాన్ని సాధించింది. దర్శకుడు ప్రశాంత్ వర్మ టేకింగ్, విజన్, మైథలాజికల్ అంశాలను ఆధునిక టెక్నాలజీతో మేళవించిన తీరు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. హీరో తేజ సజ్జా తన పాత్రలో ఒదిగిపోయి అందరి ప్రశంసలు అందుకున్నారు. చిన్న సినిమాగా ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్ పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్‌గా నిలవడం టాలీవుడ్‌కు గర్వకారణంగా మారింది. ఈ విజయోత్సాహంలోనే ఇప్పుడు అందరి దృష్టి సీక్వెల్‌గా రూపొందుతున్న' జై హనుమాన్ 'పై పడింది. హనుమంతుడి కథను మరింత విస్తృతంగా, ఆధ్యాత్మికత మరియు ఫిక్షన్ మేళవింపుతో ప్రశాంత్ వర్మ మరింత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించేందుకు సిద్ధమవుతున్నారు. కన్నడ బ్లాక్‌బస్టర్ 'కాంతార' సిరీస్ ద్వారా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన రిషబ్ శెట్టి ఈ చిత్రంలో ఆంజనేయుడి పాత్రలో కనిపించనుండడం సినిమాపై అంచనాలను మరింత పెంచింది. ఇప్పటికే విడుదలైన ఆయన ఫస్ట్ లుక్ ప్రేక్షకుల్లో విశేష స్పందన తెచ్చుకుంది. రిషబ్ శెట్టి చాలాకాలంగా 'కాంతార 2' షూటింగ్‌లో బిజీగా ఉండటంతో 'జై హనుమాన్' ప్రారంభం ఆలస్యమైంది. మరోవైపు న్యాయ వివాదాలు, ఇతర కారణాలతో షూటింగ్ వాయిదా పడుతూ వచ్చింది. ఈ నేపథ్యంలోనే అసలు 'జై హనుమాన్' పట్టాలెక్కుతుందా అన్న అనుమానాలు వ్యక్తమయ్యాయి.

అయితే అయితే ఇప్పుడు పరిస్థితులు అనుకూలించడంతో షూటింగ్ ప్రారంభానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ నెల 22న పవిత్ర క్షేత్రం హంపిలో ఈ చిత్రం లాంఛనంగా ప్రారంభంకానుంది. ఆద్యంతం హనుమంతుడి నేపథ్యంలో సాగనున్న ఈ చిత్రం విజువల్, మైథలాజికల్ పరంగా మరింత బలంగా ఉండబోతుందనే టాక్ వినిపిస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని అత్యంత భారీ స్థాయిలో నిర్మిస్తోంది. 'జై హనుమాన్' స్క్రిప్ట్ వర్క్ ఇప్పటికే పూర్తయినట్లు తెలుస్తోంది. ప్రముఖ రచయిత సాయిమాధవ్ బుర్రా మాటలు అందించడం ప్రత్యేకతగా నిలుస్తోంది. బౌండ్ స్క్రిప్ట్ సిద్ధమవడంతో ప్రీ–ప్రొడక్షన్ పనులు వేగంగా సాగుతున్నాయి. 2024లో దీపావళి సందర్భంగా విడుదలైన ఫస్ట్ లుక్‌లో ఆంజనేయుడి రూపంలో రిషబ్ శెట్టిని చూసి ప్రేక్షకులు మెస్మరైజ్ అయ్యారు ఈసారి ఆయన నటన 'కాంతార' స్థాయిని మించి ఉంటుందనే అభిప్రాయం ప్రేక్షకుల్లో వ్యక్తమవుతోంది.

# నిలిచిపోతుంది

'హే భగవాన్' చిత్రం నవ్విస్తూనే హృదయాన్ని హత్తుకుంటుంది. సుహాస్ కెరీర్‌లో ఇది అతి పెద్ద కమర్షియల్ హిట్ అవుతుంది" అని నిర్మాత వంశీ నందిపాటి అన్నారు. సుహాస్ కథా నాయకుడిగా గోపీ అచ్చర తెరకెక్కించిన చిత్రమిది. నిర్మాత బన్నీ వాస్‌తో కలసి వంశీ నందిపాటి సమర్పిస్తున్నారు. ఈ నెల 20న ఈ చిత్రం విడుదలవుతున్న సందర్భంగా వంశీ నందిపాటి మీడియాతో మాట్లా డారు. 'ఇది పక్కా ఎంటర్‌టైన్ మెంట్ సినిమా. ఒక కొడుకు తన తండ్రిని అర్థం చేసుకునే క్రమం లో 'బిజినెస్' అనే ఎలిమెంట్ కీలకపాత్ర పోషిస్తుంది. ట్రైలర్‌లో చూపించిన ఆ బిజినెస్ ఏంటనేది ఎవరూ ఊహించలేరు. అది థియేటర్లలో చూస్తేనే కిక్ వస్తుంది.

సినిమాలో వినోదం ఎంత ఉంటుందో భావోద్వేగాలు అంతే బలంగా ఉంటాయి' అని తెలిపారు. సినిమా టైటిల్ సెన్సిటివ్‌గా ఉందని సెన్సార్ బోర్డ్ తొలుత అభ్యంతరం వ్యక్తం చేసినా, తర్వాత సమ్మతించింది. సుహాస్‌కు ఈ చిత్రంతో మంచి కమర్షియల్ విజయం దక్కుతుంది. ఆయన కెరీర్‌లో ఈ చిత్రం మైలురాయిగా నిలుస్తుంది.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.